కర్నూలు | నంద్యాల

వార్త

29 జనవరి, 2023 ఆదివారం పేజీలు 4

# ముఖ్యమంత్రికి అభినందనలు తెలిపిన జిల్లా ఎస్పీ



**కర్నూలు క్రైమ్, జనవరి, 28, ప్రభాతవార్త :** భారత దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు శాఖ గుడ్ పోలీసింగ్‌లో అగ్రస్థానంలో నిలవడం అభినందనీయం. ఎపి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎపి రాష్ట్ర డిజిపి కెవి రాజేంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో మార్గదర్శకాలకు అనుగుణంగా పని చేయడంతో అరుదైన గౌరవం దక్కింది. ఒక ఇండిపెండెంట్ సంస్థ చేసిన సర్వే ప్రకారం భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు శాఖ గుడ్ పోలీసింగ్‌లో సమర్ధత నిజాయితీ విశ్వాసం ఆగ్రస్థానంలో నిలవడం సంతోషకరమని ఈ సందర్భంగా కర్నూలు జిల్లా పోలీసు యంత్రాంగానికి కూడా జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ శనివారం ఒక పత్రిక ప్రకటనలో అభినందనలు తెలిపారు. జనవరి 20 నుండి 22 వరకు న్యూఢిల్లీలో 3 రోజుల పాటు ప్రధానమంత్రి కేంద్ర హోంమంత్రి అధ్యక్షతన అన్ని రాష్ట్రాల డిజిపిలతో పలు అంశాల పై సమావేశం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఒక ఇండిపెండెంట్ సంస్థ చేసిన సర్వేలో పోలీసు శాఖ పై ప్రజల విశ్వాసం సమర్ధత నిజాయితీకి సంబంధించిన అంశాల పై నిష్పక్షపాతంగా చేసిన సర్వే నివేదికను కేంద్ర ప్రభుత్వం వెల్లడించిందన్నారు. దేశంలోనే ఎపి పోలీసు శాఖ మొదటి స్థానంలో నిలవడం గర్వకారమన్నారు. జిల్లా పోలీసు యంత్రాగానికి కూడా అభినందనలన్నారు. భవిష్యత్తులో ఆదే స్ఫూర్తిని కొనసాగించాలన్నారు పోలీసు శాఖ పై ప్రజల విశ్వాసం సమర్ధత నిజాయితీకి సంబంధించిన అన్ని రాష్ట్రాల్లో నిర్వహించిన సర్వేలో మొదటి 5 రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ ప్రధమ స్థానంలో నిలిచిందన్నారు. 1.7 కోట్లు దిశ మొబైల్ అప్లికేషన్ రిజిస్ట్రేషన్లు సాం కేతికతో కూడిన ఖచ్చితమైన సాక్ష్యాధారాలు నేర నిరూపణతో శిక్ష పడే విధంగా దర్యాప్తు పీపుల్ ఫ్రెండ్లీ పోలీసు సాంకేతిక వినిమోగం ద్వారా త్వరితగతిన పోలీసు ప్రతిస్పందన పోలీసులలో క్రమశిక్షణా విధానాన్ని పెంపొందించడం వంటి పలు అంశాల పై గత ఏడాది ఎపి పోలీసు శాఖ తీసుకున్న ప్రత్యేక చర్యల ద్వారా ఈ ఫలితం వల్ల అరుదైన గౌరవం దక్కిందన్నారు.

# 'పసి వేదన'..!

- అమ్మా..నన్నెందుకు కన్నావ్..
- బిడ్డను మురుగు పాల్జేసిన కన్నవారు..
- 8గంటల పాటు బతికి ..
  చివరికి మృత్యు ఒడికి..
- బతుకు పోరాన్ని నేర్చుకొని వెళ్లిన
  నవ జాత శిశువు..





**కోసిగి, జనవరి 28, ప్రభాతవార్త :** "అమ్మా..నన్నెందుకు కన్నావ్..? నేనేం నీ కడుపులోనే పుడతాననుకోలేదే.. నా ప్రమేయం లేకుండా ఈ భూమ్మీదకు తెచ్చిన వెంటనే నువ్వు మురుగు కాలువ పాల్జేస్తే నేను ఓ 8గంటలు మృత్యువుతో పోరాడి మిమ్మల్నందర్నీ వదలి వెళ్లి పోయా.. అంత దానికి నన్ను 9 నెలలు ఎందుకు మోసావ్..పెంచడమే భారమనుకుంటే ఆ మాత్రం అనుభూతి కూడా నాకెందుకు".

ఇదీ ఓ పసికందు ఆత్మ ఘోష. ఎంతో గొప్పదనుకున్న బ్రహ్మ ముహూర్తంలో పుట్టిన ఆడపిల్ల మారని ఈ లోకం తీరుపై రువ్విన ప్రశ్నలు.. గతి తప్పుతున్న సమాజానికి వేస్తున్న చురకలు.. గుండెల్ని పిండేసిన ఈ సంఘటన కోసిగి పట్టణంలోని బీరప్ప గుడి సమీపంలోని స్మశానంకు వెళ్లే రైల్వే ట్రాక్ మురుగు కాలువ వద్ద శనివారం చోటు చేసుకుంది..

వివరాలను పరిశీలిస్తే..గ్రామంలోని ఆర్‌టిసీ బస్‌స్టాండ్ వెనుక వైపు భీరప్ప గుడికి సమీపంలో సజీవ క్రీస్తు సంఘం చర్చి సమీపంలో పెద్ద రైల్వే ట్రాక్ పక్కనే పెద్ద మురుగు కాలువ ఉంది. అక్కడ నుండి మగవారు బహిర్భూమికి వెళ్తున్నారు.. శనివారం ఉదయం మురుగు కాలువను దాటుతుండగా బురదలో పసి పాప తల కనిపించింది. దీనిని గమనించిన వారు దగ్గరకు వెళ్లి చూడగా మృతిచెందిన పసిపాప కనిపించడంతో విస్తుపోయారు.. ఈ విషయం ఆ నోటా.. ఈ నోటా చేరి మేజరు గ్రామ సర్పంచ్ అయ్యమ్మ దృష్టికి వెళ్లింది.. అయితే అంతలోపే అక్కడ సమీపంలో నివాసం ఉండే వారు మురుగు కాలువ దగ్గరకు వెళ్లి చూడగా అక్కడ గంటలు కూడా గడవని పసికూన కనిపించింది..అమ్మ పొత్తిళ్లలో వెచ్చగా పడుకోవాల్సిన ఆ చిన్నారి మురుగు కాలువలో బురదలో దుర్భర స్థితిలో కనిపించడంతో చలించి పోయారు. మానవత్వం మేల్కొంది. వెంటనే స్థానిక సర్పంచ్ అయ్యమ్మ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆమె తన సోదరుడు రాజేష్ కు సమాచారం ఇచ్చి వెంటనే ఈ విషయాన్ని పోలీసులకు తెలియజేయాలని సూచించింది... అప్పటికే ఆ చిట్టి తల్లి మృతి చెంది ఉన్నట్లు గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలం చేరుకుని కాలువలో పడేసిన చిట్టి తల్లిని చూసి చలించిపోయాడు. ఇందుకు కారకులెవ్వరో తెలుసుకునేందుకు ప్రయత్నం చేసాడు. కానీ ఎలాంటి ఆచూకి లభించలేదు. కేవలం 8గంటల్లో బతుకు పాఠాలను తెలుసుకుందన్నమాట. ఈ విషయం గ్రామంలో గుప్పుమంది. గ్రామస్థులు ఈ దృశ్యాన్ని చూడడానికి తండోపతండాలుగా వచ్చారు. ఏ కసాయి తల్లి ఇలా చేసిందో.. ఏమి కష్టమొచ్చిందోనని గుసగుసలాడారు. మృతి చెందిన పసికూనకు తలారి చేత పంచనామా చేయించి గ్రామస్థులు, సర్పంచ్ సహకారంతో పంచాయతీ సిబ్బంది ఖననం చేశారు. గంటల్లోనూ తన కోసం శ్రమించిన వారికి మనసులోనే ఆ పసికూన కృతజ్ఞతలు చెప్పి వీడ్కోలు పలికింది. అందరి కళ్లు చెమర్చేలా చేసింది.

## శ్రీగిరిలో సూర్యారాధన



**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి28, ప్రభాతవార్త :** శ్రీశైలక్షేత్రంలో రధసప్తమి (మాఘ శుద్ధ సప్తమి) పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారంనాడు ఆలయప్రాంగణంలోని అమ్మవారి యాగశాలలో సూర్యారాధన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాదికారి ఎస్. లవన్న పాల్గొన్నారు. ముందుగా దేశం శాంతి సౌబాగ్యలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిషి దేశం పాడిపంటలతో తులతూగాలని, జనులందరికి ఆయురారోగ్యాలు కలగాలని, అన్ని సామాజిక వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలంటూ ఆలయ ఆర్చకులు, వేదపండింతులు లోక కల్యాణ సంకల్పాన్ని చెప్పడం జరిగింది. తరువాత కలశస్థాపనచేసి కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది. ఈ కార్యక్రమంలో బాగంగానే సూర్యయంత్ర పూజ, వేదపారాయణలు, నివేదన మంత్రపుష్పము తదితర కార్యక్రమాలు జరిపించబడ్డాయి.

## నేరస్థులను పట్టుకునేందుకు సాంకేతికతో పోలీసులకు శిక్షణ



**నంద్యాల, జనవరి 27, ప్రభాతవార్తః** జిల్లాలో జరిగిన దొంగత నాలు, హత్యలు, మానభంగాల నేరాలకు పాల్పడిన వ్యక్తులకు సంబంధించి కచ్చితమైన అధారాలను సేకరిం చడానికి క్రైం స్పాట్ వాహనంలో శిక్షితులైన పోలీసులకు అధునిక సాంకేతిక పరికరాలను అందుబా టులో ఉంచామని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి శనివారం పేర్కొన్నారు. జిల్లా ఉన్నతాధికారుల అదేశాల మేరకు నేరస్థులను పట్టుకునేందుకు అధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. ఫింగర్‌ప్రింట్ యూనిట్ నందు నేరస్థలంలో నేరస్థుల అనవాళ్లు ఎలా సేకరించాలని వాటిని సంబంధిత అధికారులకు ఎలా అందించాలి అనే విషయాలపై పోలీసులకు శిక్షణ ఇచ్చి సబ్‌డివిజన్ స్టేషన్లకు పంపుతున్నట్లు తెలిపారు. గతంలో జిల్లా కేంద్రంలో క్లూస్ టీమ్ ఉండేది కానీ నంద్యాల జిల్లా ఏర్పడిన తరువాత ప్రతి సబ్‌డివిజన్‌కే క్రైం స్పాట్ వాహనాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈవాహనంలో అన్ని పరికరాల అధారంగా నేరస్థులను పసిగట్టె ఇని వ్యస్టిగేషన్ అఫీసరుకు సంబంధిత అధారాలు అందించడం జరుగుతుందన్నారు. సంఘటన జరిగిన వెంటనే నిందితునికి సంబంధించిన అనవాళ్లు అంటే వేలిముద్రలు వెంటనే సేకరించే అవకాశం ఉండేలా ఏర్పాటు చేశామన్నారు. సంఘటన జరిగిన వెంటనే క్షణాల్లో క్రైం స్పాట్ వాహనం వెళ్లడంతో పాటు అక్కడ కనిపించే ప్రతివాటిని, ప్రతివస్తువును పోటోలు, విడియోలు చిత్రీకరణ చేయడానికి కెమెరాలు ఏర్పాటు చేశారు. ప్రజల రక్షణకు పోలీస్‌శాఖ నిరంతరం కృషిచేస్తుందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

## నీతి నిజాయితీలో పోలీస్‌శాఖ అగ్రస్థానం

- మార్గదర్శకులకు అనుగుణంగా అరుదైన గౌరవం



**నంద్యాల క్రైం, జనవరి 28, ప్రభాతవార్తః** భారతదేశంలోనే ఆంధ్ర ప్రదేశ్ పోలీస్‌శాఖ నీతి నిజాయితీలో అగ్రస్థానంలో ఉందని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఒక ప్రకటన విడుదల చేశారు. కానిస్టేబుల్ నుండి ఉన్నతాధికారుల వరకు అందరి సమిష్టి కృషితో సమర్థవంతంగా పనిచేస్తుందని ప్రజల విశ్వాసం, విధుల్లో నీతి నిజాయితీ తదితర అంశాల్లో ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి, రాష్ట్ర డిజిపి కెవి రాజేంద్రనాధ్‌రెడ్డిల అధ్వర్యంలో మార్గదర్శకాలకు అనుగుణంగా పనిచేయడంతో అరుదైన గౌరవం దక్కిందని స్పష్టం చేశారు. జిల్లా పోలీస్ యంత్రాంగం అందించిన కృషి సహకారం మరువలేనిదని భవిష్యత్తులో ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని సూచించారు. ఒక ఇండిపెండెంట్ సంస్థ చేసిన సర్వేలో ఆంధ్రప్రదేశ్ సమర్థవంతమైన పోలీసులు ఉన్నారని విధి నిర్వహణలో ప్రాణాలు సైతం పణంగా పెట్టి పనిచేస్తున్నారని గుర్తుచేశారు. జనవరి 22 నుంచి ఢిల్లీలో మూడు రోజుల పాటు ప్రధాని, కేంద్రహోం మంత్రి అధ్యక్షత అన్ని రాష్ట్రాల డిజిపిలతో పలు అంశాలపై సమావేశం జరిగిందన్నారు. ఈనేపథ్యంలో జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని కూడ అభినందనలు తెలిపిందన్నారు. మహిళల భద్రత కోసం దిశయాప్ 1.7 కోట్ల మొబైల్ అప్లికేషన్ రిజిస్టేషన్లు అయ్యాయని సాంకేతికతతో కూడిన ఖచ్చితమైన సాక్ష్యాధారాలు నేర నిరూపణతో శిక్షపడే విధంగా అన్నికోణాల్లో దర్యాప్తు, పీపుల్స్ ఫ్రెండ్లీ పోలీస్, సాంకేతిక వినియోగం ద్వారా త్వరగతినా పోలీస్ స్పందన, పోలీసుల క్రమశిక్షణ విధానాన్ని పెంపొందించడం సత్వర స్పందన అంశాలపై ఈఏడాది పోలీస్‌శాఖ తీసుకున్న ప్రతే్యక చర్యల ద్వారా మంచి ఫలితాలు వచ్చాయన్నారు. జిల్లాలో మంచి ఫలితాలు సాధించిందని జిల్లా పోలీస్ యంత్రాగాన్ని ఈసందర్భంగా ఆయన అభినందించారు.

## రెండవ రోజు మున్సిపల్ కార్యాలయంలో ఎసిబి అధికారులు సోదాలు

- 20 భవనాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కట్టడాలను పరిశీలించిన

**నంద్యాల, జనవరి 27, ప్రభాతవార్తః** నంద్యాల మున్సిపల్ కార్యాలయంలో రెండవ రోజు ఎసిబి అధికారులు సోదాలను నిర్వహించారు. టౌన్ ప్లానింగ్ విభాగంలోను రెవిన్యూ విభాగంలోను పని పైసలు లేనిదే జరగడం లేదనే అరోపణలు రావడం ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఉన్నతాధికారుల అదేశాల మేరకు ఎసిబి డిఎస్పీ శివనారాయణస్వామి బృందం రెండవ రోజు శనివారం మున్సిపల్ కార్యాలయంలో రిజిస్టర్‌లను, రికార్డులను పరిశీలించారు. పట్టణంలో అక్రమ లేఅవుట్‌ల నిర్మాణంలోను, రెగుల్యలరైజేషన్‌లోను, దరఖాస్తు చేసుకున్న వాటికి వెంటనే ఇచ్చిన అనుమతుల్లోను పరిశీలించారు. డిఎస్పీ మాట్లాడుతూ పట్టణంలో 20 అక్రమ కట్టడాల అనుమతులు ఇచ్చారని వాటిపై పూర్తిగా విచారణ జరుపుతున్నామని ఇంకా లోతుగా పరిశీలన చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.



## చిన్నారుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : జిల్లా కలెక్టరు

- జిల్లాలో 11,428 మంది బరువు తక్కువ పిల్లలున్నారు
- అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు నెలకు 25 సార్లు తనిఖీలు చేయాలి - జిల్లా కలెక్టరు



**నంద్యాల, జనవరి 27, ప్రభాతవార్తః** జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహార లోపం, సూక్ష్మపోషక లోపాలున్న పిల్లల ఎదుగుదలపై ప్రతే్యక దృష్టిపెట్టాలని జిల్లా కలెక్టరు డా. మనజీర్ జిలాని సామూన్, స్త్రీశిశు సంక్షేమవాఖ పిడి లీలావతిని అదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని వైయస్‌ఆర్ సెంటనరీ హాలులో బాలల పరిరక్షణపై స్త్రీశిశు సంక్షేమ, వైద్య, విద్య, సంక్షేమ వసతి గృహాల పిల్లల బాగోగులపై సంబంధిత అదికారులతో సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించారు. డిఎం అండ్‌హెచ్‌ఓ డా. వెంకటరమణ, డిఆర్‌డిఎ పిడి శ్రీదర్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి అనురాధ సంక్షేమశాఖ డిడి చింతామణి, బిసి సంక్షేమ అధికారి లక్ష్మీదేవి, సిడబ్లు ్యసి చైర్మన్ జుబేదా బేగం, జిల్లా బాలికల సంరక్షణ అధికారి టి శారద, సమగ్ర శిక్ష కో-ఆర్డినేటర్ లలితకుమారి, ఎస్‌బిసిసి కో-ఆర్డినేటర్ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ అంగన్‌వాడీ సెంటర్‌లో పోషకలోపాలున్నా పిల్లలపై ప్రతే్యక శ్రద్ధపెట్టాలని నెలకు 25 సార్లు సూపర్‌వైజర్లు అంగన్‌వాడీ కేంద్రాలను పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం సూచించిన మెనుప్రకారం అంగన్‌వాడీ సెంటర్లలో గర్భిణి స్త్రీలకు, చంటి పిల్లలకు పోషకపదార్థాలు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణి స్త్రీలు, బాలింతలకు వైయస్‌ఆర్ సంపూర్ణ పోషణ కిట్లు సక్రమంగా పంపిణి చేయాలని సూచించారు. బనగానపల్లె నియోజకవర్గంలో 74శాతమే హాజరుందని తక్కువగా ఉండడానికి గల కారణాలను ఏమిటని సిడిపిఓను కలెక్టరు ప్రశ్నించారు. జిల్లాలో బరువుతక్కువ పిల్లలు 11,428 మది ఉన్నారని వీరికి పోషకపదార్థాలు ఇస్తున్నారా లేదా అని ప్రశ్నించారు. ఆరోగ్యశాఖ రికార్డులో 19 వేల మంది గర్భిణి స్త్రీలు ఉన్నట్లు రికార్డులు చెబుతున్నాయని అంగన్‌వాడీ కేంద్రాల్లో 11,146 మంది గర్భిణి స్త్రీలు ఉన్నట్లు చూపుతున్నారని తేడా ఎక్కడా అని అధికారులను ప్రశ్నించారు. అన్ని వైద్య కేంద్రాల్లో గర్భిణి స్త్రీలలో రక్తహీనత పరీక్షలు నిర్వహించాలని డిఎంఅండ్‌హెచ్‌ఓను అదేశించారు. 10 నుంచి 19 సంవత్సరాల మధ్యగల కిశోర బాలికల డేటాను పకడ్బందిగా నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీకేంద్రాల్లో పిల్లలకు క్రమం తప్పకుండా వైద్యపరీక్షలు నిర్వహించి టీకాలు, మందులు సరఫరా చేయాలని అదేశించారు. కార్యక్రమంలో జిల్లాలోని అన్ని ప్రాజెక్టుల సిడిపిఓలు, మెడికల్ అఫీసర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమఠం హుండీ ఆదాయం రూ.3.21 కోట్లు

**మంత్రాలయం, జనవరి 28, ప్రభాతవార్త:** దక్షిణ భారతదేశంలో రెండవ తిరుపతిగా పేరుగాంచిన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో జనవరి నెలకు గాను రూ. 3,21,68,636 హుండీ ఆదాయం వచ్చినట్లు శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు శనివారం విలేకరులకు తెలిపారు. 30 రోజులకు గాను ఈ హుండీ ఆదాయం వచ్చినట్లు చెప్పారు. ఇందులో బంగారం 109 గ్రాములు, వెండి 1.168 కెజీలు భక్తులు సమర్పించినట్లు వెల్లడించారు. ఈ హుండీ ఆదాయాన్ని శ్రీమఠం బ్యాంకు ఖాతాలో జమ చేసినట్లు పేర్కొన్నారు. సిసి కెమెరాల పర్యవేక్షణలో, శ్రీమఠం అధికారుల ఆధ్వర్యంలో ఈ హుండీ ఆదాయం లెక్కించినట్లు పేర్కొన్నారు.



## బ్రిడ్జి కం బ్యారేజి తోనే మన బ్రతుకులు బాగుపడుతాయి : బైరెడ్డి

- ఊయల బ్రిడ్జి సినిమా షూటింగుల కోసం
- రాయలసీమకు అన్నింట మోసం



**కొత్తపల్లి, జనవరి 28, ప్రభాతవార్త:** రాయలసీమ రైతాంగం బాగు పడాలంటే తీగల వంతెన వద్దు బ్రిడ్జ్ కం బ్యారేజ్ తోనే సాధ్యమవుతుందని, ఊయల వంతెన సినిమా షూటింగులకు పనికి వస్తుందని సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో సిద్దేశరంలో జరిగిన ప్రజా ప్రదర్శనలో ఆయన మాట్లాడుతు రాయలసీమలో పనులు చేసుకునేందుకు లేక తమిళనాడు, బెంగుళూరు, తెలంగాణ రాష్ట్రాలకు వలసలు పోతున్నారని, ఇక కొద్ది రోజులు పోతే సీమలో ఒక్కరు మిగలరని ఇప్పటికే నిరుద్యోగులు ఉపాధి లేక దూర ప్రాంతాలకు కూలీ పనులకు వెళుతున్నారని ఆయన తెలిపారు. రాయలసీమ తీరు మారాలంటే బ్రిడ్జి కం బ్యారేజ్ ఏర్పాటు అత్యంత అవసరమని దీనిని నాయకులు గుర్తించాలని, స్వార్థ రాజకీయాలు మాని సీమ రైతాంగం కోసం అందరు తరలి రావాలన్నారు. పొలాలు పోతాయన్న ఊహ వద్దని, ఇక్కడ ఫారెస్టు అధికారులు కంపచెట్లు నాటేందుకు సిద్ధమవుతున్నారని వాటిని పీకేందుకు కూడ మనం సిద్ధం కావాలన్నారు. శ్రీశైలం ప్రాజెక్టుకు ముప్పు రాకముందే మన నీటిని మనం వాడుకునేందుకు ఇక్కడ బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మిస్తే కొత్తపల్లి, ఓర్వకల్లు, మిడుతూరు మండలాలకు సాగునీరు, త్రాగునీరు సరఫరా చేయవచ్చని, అది మన హక్కు మన సొత్తు అని అన్నారు. రూ.1200 కోట్లతో ఊయల వంతెన బదులు రూ.700 కోట్లతో బ్రిడ్జి కం బ్యారేజ్ తయారు అవుతుందన్నారు. కృష్ణానది ఇక్కడ ఉంటే విశాఖపట్టణంలో క్రిష్ణానది నీటి బోర్డు పెట్టడం ఏంటని ఉంటే ఉంటే శిద్దేశ్వరంలో ఉండాలి లేదా కర్నూలులో ఉండాలని, కర్నూలుకు రాజధాని ఇచ్చి మూడేళ్ళలో మార్చారని, అలాగే బళ్ళారిని కర్ణాటకు తరలించారని, రాయలసీమకు పాలకులు అన్నింట మోసం చేశారని ఆయన ఆరోపించారు. ఇప్పటికైన రాయలసీమ ప్రజలు మేల్కొనపోతే భవిషత్తు ఉండదని, అంతా అప్పుల మయం అవుతుందన్నారు. మాజీ మంత్రి ఆదినారాయణరెడ్డి రాయలసీమకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ స్టీరింగ్ కమిటీ నాయకులు తులసిరెడ్డి, శ్రీకాంత్, సీమకృష్ణ, వేణుగోపాల్‌రెడ్డి, రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ సూర్యనారాయణస్వామి ఆలయంలో రథసప్తమి పూజలు



**బనగానపల్లె, జనవరి28, ప్రభాతవార్త:** బనగానపల్లె నియోజకవర్గ పరిధిలో గల అవుకు మండలం శివవరం గ్రామంలో పురాతనమైన శ్రీ సూర్యనారాయణస్వామి దేవాలయం వెలసింది. ఈ ఆలయంలో శనివారం రథసప్తమి వేడుకలు శాస్త్రోక్తంగా, వైభవపేతంగా నిర్వహించారు. ఉదయం నుండి శ్రీ స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలను ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులను దర్శనాలకు అనుమతించారు. విశేష అలంకరణలో శ్రీ సూర్యనారాయణస్వామి భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ఆదిత్యహృదయ పారాయణం, సామూహిక భగవద్గీత పారాయణం ధార్మిక సంఘాల సభ్యులు నిర్వహించారు. వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి శ్రీ ఛాయదేవి సమేత సూర్యనారాయణస్వామి వారిని దర్శించుకుని తరించిపోయారు. ఈ ఆలయంలో శ్రీ సూర్యనారా యణమూర్తికి కుడివైపున కశ్యప ప్రజాపతి, ఎడమవైపున ఛాయాదేవిలు కొలువై ఉన్నారు. ఈ ఆలయం వెయ్యి సంవత్సరాల చరిత్ర కలిగి ఉంది. అదే విధంగా అప్పట్లో తూర్పు చాళుక్యరాజులచే ఆలయం నిర్మింపబడిందని శాసనాల ద్వారా తెలుస్తుంది. ఎంతో పురాతనమైన, చారిత్రాక ప్రాధాన్యత కలిగిన ఆలయంలో శ్రీ సూర్యనారాయణస్వామి పూజలు ఏడాదికి ఒకమారు ఘనంగా నిర్వహిస్తారు. భక్తులు చెక్కభజన కార్యక్రమాన్ని కూడా తిలకించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మహానంది క్షేత్రంలో రథసప్తమి వేడుకలు

**మహానంది, జనవరి 27, ప్రభాతవార్తః** ప్రముఖ శైవక్షేత్రమైన మహానంది క్షేత్రంలో రథసప్తమి వేడుకలు ఆలయ చైర్మన్ కొమ్మా మహేశ్వర్‌రెడ్డి, ఆలయ పండితులు రవిశంకర్ అధ్వర్యంలో ప్రతే్యక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం క్షేత్రంలోని రథశాల యందు ప్రతే్యక పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా, వేదమంత్రోచ్చరణలతో మంగళవాయిద్యాల నడుమ రథసప్తమి వేడుకలు నిర్వహించారు. సూర్యభగవానునికి ప్రితీగా హార్షప్రధానములు, మహాసౌరపారాయణం, సూర్యనమస్కారాలు మొదలగు విశేషపూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాలకు సంబంధించి రథోత్సవాన్ని సిద్ధంచేసేందుకు రథదేవతలను అహ్వానం చేసి తేరుబయటకు తీయడమైంది. ఈకార్యక్రమంలో ఆలయ ఎఇఓ మధు, సూపరింటెండెంట్ ఓ వెంకటేశ్వర్లు, పాలక మండలి సభ్యులు మల్లి ఖార్జున, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రికి అభినందనలు తెలిపిన జిల్లా ఎస్పీ

**(మొదటి పేజీ తరువాయి)** సర్వే ఫలితాలు క్రింద విధంగా ఉన్నాయి. పోలీసుశాఖ పై ప్రజల విశ్వసం:-1 ఆంధ్రప్రదేశ్ తమిళనాడు తెలంగాణ గుజరాత్ ఢిల్లీ. సమర్థత :- ఆంధ్రప్రదేశ్ తెలంగాణ గుజరాత్ హిమాచల్‌ప్రదేశ్ జార్ఖండ్. నిజాయితీ :-ఆంధ్రప్రదేశ్ ఉత్తరాఖండ్ తెలంగాణ గుజరాత్ ఢిల్లీ.. ఈ ఫలితాలను సాధించడ ంలో జిల్లా పోలీసు యంత్రాంగానికి సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

## రెండవ రోజు మున్సిపల్ కార్యాలయంలో ఎసిబి సోదాలు

**(మొదటి పేజీ తరువాయి)** పట్టణంలోని 42 వార్డుల్లో నూతనంగా భవన నిర్మాణాలు కట్టిన కట్టడాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్, అపార్టుమెంటు, వ్యాపారా సముదాయాలు, ఇళ్ళ నిరా ్మణాలు వంటి వాటిని పరిశీలించారు. నూతనంగా కట్టిన భవనాల సముదాయాల్లో అక్రమణలకు గురైనప్పటికి మున్సిపల్ అధికారులు అనుమతులు ఎలా ఇచ్చారంటూ భవన యజమానులను ప్రశ్నించారు. 42 వార్డుల్లో కట్టిన కట్టడాలపై కొలతలు వేసి బాధ్యులపై చర్యలకు ఉన్నతాధికారులకు సిఫారసు చేయనున్నారు. రెవిన్యూ విభాగంలోను ఒకరిపేరుపై ఉన్నఇళ్ళను మరోకరికి మార్చడం వంటి సంఘటనలు అనేకం జరిగాయి. వీటిపై జిల్లా కలెక్టరుకు కూడ అనేక ఫిర్యాదులు అందాయి. నిబంధనలకు విరుద్ధంగా నడిగడ్డకు చెందిన ఓ ముస్లీం మహిళా పేరుపై ఉన్న ఇంటిని మరోకరికి మార్చిన సంఘటన జరిగింది. దీంతో ఆ మహిళ మున్సిపల్ కారా ్యలయంలో రెవిన్యూ అధికారి చుట్టు, కమిషనరు చుట్టు పలుమార్లు తిరిగినప్పటికి పట్టించుకోకపోవడంతో జిల్లా కలెక్టరుకు ఫిర్యాదుతో పాటు రాష్ట్ర సమాచారహక్కు కమిషనరుకు కూడ ఫిర్యాదు చేశారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ పరిధిలో ఉన్న ఇళ్ళ స్థలాలు, ఇంటి కట్టడాలు, అక్రమణలకు గురయ్యేందుకు మున్సిపల్ అధకారులు సహకరిస్తున్నారన్న అరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. టౌన్ ప్లానింగ్‌లో విభాగంలో గత రెండు సంవత ్సరాల క్రితంగా కోట్లాది రూపాయలు ప్రభుత్వానికి రావాల్సిన ట్యాక్స్ రూపంలో రావాల్సిన సొమ్మును అధికారులే స్వాహా చేశారని పట్టణానికి చెందిన ఒక న్యాయవాది సమాచార హక్కు చట్టం ద్వారా సేకరించి జిల్లా కలెక్టరుకు సైతం ఫిర్యాదుచేశారు. దీంతో గత అరునెలల క్రితం విజిలెన్స్‌అధికారులు మున్సిపల్‌కారా ్యలయంపై దాడులు చేసి సంబంధిత రికార్డులు, రిజిస్టర్‌లను సీజ్‌చేశారు. ప్రస్తుతం జరుగుతున్న ఎసిబి దాడులతోనైనా మున్సిపల్ కార్యాలయం ప్రక్షాళన జరిగితే బాగుపడుతుందని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.

## భక్తుల నడక దారి ఏర్పాట్ల పరిశీలన



**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి28, ప్రభాతవార్త :** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు భక్తులు నడచి వచ్చే నడక దారి అయిన వెంకటపురం, నాగలూటి, దామర్లకుంట, పెద్దచెరువు, మఠంబావి, బీమునికొలను, కైలాసద్వారం ప్రాంతాలను శ్రీశైలం దేవస్థానం కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న సిబ్బందితో కలసి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులు సేదతీరేందుకు విశాలమైన చలువపందిళ్లు, మంచినీటి వసతి, తాత్కాలిక విద్యుదీకరణ, వైద్య ౖసదుపాయాలు మొదలైన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ పరిశీలనలోఈఈ రామకృష్ణ, ఎఈ రంగప్రసాద్, శ్రీశైలప్రబ సంపాదకులు డాక్టర్ అనిల్‌కుమార్ తదితరులు పాల్గోన్నారు.

## లబ్దిదారులకు ఇళ్ళస్థలాలు ఇవ్వకుంటే ఎమ్మెల్యే ఇంటిని ముట్టడిస్తాం

**నంద్యాల రూరల్, జనవరి 27, ప్రభాతవార్తః** నంద్యాల మండలంలోని జగనన్న కాలనీల్లో పేదలకు ఇళ్ళస్థలాలు ఇవ్వాలని, లేనిపక్షంలో లబ్దిదారులతో కలిసి ఎమ్మెల్యే ఇంటిని ముట్టడిస్తామని సిపిఐ నాయ కులు హెచ్చరించారు. శనివారం ఎపీ వ్యవసాయకార్మిక సంఘం అధ్వర ్యంలో పేదలతో కలిసి సిపిఎం కార్యాలయం నుంచి తహాశీల్దార్ కారా ్యలయం వరకు ర్యాలీగా వెళ్లి అందోళన నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు రాధాకృష్ణ, రంగనాయుడు, బాబాఫక్రుద్దీన్‌లు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతా రాష్ట్రవ్యాప్తంగా 32 లక్షల మందికిపైగా ఇళ్ళ పట్టాలు పంపిణి చేశామని గొప్పలు చెబుతున్నారని నేటి వరకు ఎంతో మంది పేదలు ఇంటిస్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నంద్యాల మండలంలో ఇల్లు లేని ప్రజలకు ఇంటిపట్టాలు పంపిణి చేయపోతే వ్యవసాయ కార్మిక సంఘం అధ్వర ంలో ప్రభుత్వ భూములను గుర్తించి భూ పోరాటాల ద్వారా పేదలకు పంపిణి చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఫిబ్రవరి 6న స్పందనలో జిల్లావ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టి కలెక్టరుకు వినతిపత్రాలు అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ నాయకులు ప్రసాద్, సోమన్న, శ్రీని వాసులు, మహమ్మద్ బాష, లక్ష్మీదేవి, హరినాద్, నారాయణమ్మ, శ్రీనివాసులు, సురేష్ పాల్గొ న్నారు.

## నారా లోకేష్ పాదయాత్ర జయప్రదం కావాలని ప్రత్యేక పూజలు

**నందికొట్కూరు, జనవరి 28, ప్రభాతవార్త:** నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని కోరుతు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం అధికార ప్రతినిధి డా.కాకరవాడ చిన్న వెంకటస్వామి ఆధ్వర్యంలో రథసప్తమి సంధర్భంగా శ్రీసూర్యనారాయణస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు రాష్ట్రంలో నరకాసురుని పాలనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటు భయబ్రాంతులకు గురి అవుతున్నారని, సైకో పాలనపోయి సైకిల్ పాలన రావాలని శ్రీసూర్యనారాయణస్వామి వారిని కోరుకొని పూజలు నిర్వహించినట్లుగా ఆయన తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని, రాష్ట్రం పూర్తిగా అప్పుల ఊబిలో కూరుకొని పోయిందని దానిని నుండి రక్షించడానికి చంద్రబాబే దిక్కుఅని, యువతకు మంచి భవిషత్తు ఇవ్వాలని, మహిళలకు రక్షణ, రైతులకు గిట్టుబాటు ధరలు వంటి సమస్యలు పరిష్కారం కావాలంటే జగన్‌ను ఇంటికి సాగనంపాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ బాస్కర్‌రెడ్డి, ఐటిడిపి ముర్తుజావలి, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి షకీల్‌అహ్మద్, తెలుగుయువత నాయకులు మల్లికార్జున కుమార్ తదితరులు పాల్గోన్నారు.

## పతకం సాధించిన క్రీడాకారిణిని అభినందించిన ఉపాధ్యాయులు



**పరమాన్‌దొడ్డి(మంత్రాలయం), జనవరి 28, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పరమాన్‌దొడ్డి గ్రామంలో ఉన్న ఎస్ఎంకెవి ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న రాణి అనే విధ్యార్థిని రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచి రజత పతకం సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు లక్ష్మికాంతం శనివారం విలేకరులకు తెలిపారు. వివరాల మేరకు ఈ నెల 23వ తారీఖు నుండి 25వ తారీఖు వరకు విజయనగరంలో జరిగిన రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ కబడ్డీ పోటీల్లో కర్నూలు జిల్లా జట్టు తరుపున పాల్గొని గుంటూరు, చిత్తూరు, ఈస్ట్ గోదావరి జిల్లాలపై విజయం సాధించి రాష్ట్రస్థాయి పోటీల్లో రజత పతకం సాధించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రత్యేక అభినందన సభ ఏర్పాటు చేసి క్రీడాకారిణిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రధానోపాధ్యాయులు, గ్రామ పెద్దలు శ్రీధర్‌రెడ్డి, ఉపాధ్యాయులు శివకుమార్, సుదర్శన్‌లు క్రీడాకారిణిని అభినందించారు. అదేవిధంగా పిఈటి నరసింహులును కూడా ప్రత్యేకంగా అభినందించి భవిష్యత్‌లో అనేకమంది విధ్యార్థులను ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని ఆకాక్షించారు.

## గార్గేయపురం వైసిపి నాయకుడు సురేష్ కుటుంబాన్ని ఓదార్చిన కోడుమూరు ఎమ్మెల్యే

**కర్నూలు రూరల్, జనవరి 28, ప్రభాతవార్త :** గార్గేయపురం గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు టి సురేష్ తండ్రి టి చిన్న దేవదానం(73)అనారోగ్యంతో తన స్వగృహంలో శనివారం తుదిశ్వాస విడిచారు. ఈ విషయం స్థానిక వైసిపి నాయకుల ద్వారా తెలుసుకున్న కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ హుటాహుటిన గార్గేయపురం గ్రామం చేరుకుని టి చిన్న దేవదానం పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని ఓదార్చారు. టి సురేష్ భార్య టి జ్యోతిలత వైసిపి పార్టీ తరపున గార్గేయపురం ఎంపిటిసిగా ఉన్నారు. ఎమ్మెల్యే వెంట వైసిపి నాయకులు ఆర్ ఏసేపు, గార్గేయపురం సింగి ల్‌విండో చైర్మన్ వినయ్‌కుమార్‌రెడ్డి, ఎల్లా నాగిరెడ్డి, రవిశాస్త్రిలు చిన్న దేవదానం పార్థవ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు టిసురేష్ మాట్లాడుతూ తన తండ్రి మరణం నన్ను ఎంతో భాదించిందన్నారు. మా తండ్రికి మేము ముగ్గురు కుమారులం, ఒక కుమార్తె అని మా తండ్రి ఒక సాధారణ కుటుంబంలో నుండి వచ్చారని తమను ఎంతో కష్టపడి పెంచి పోషించి విద్యాబుద్దులు నేర్పించి సమాజంలో గౌరవంగా జీవించేలా ఆయన మాకు నేర్పారని అన్నారు. వైకాపా సీనియర్ నాయకులు ఏసేపు మాట్లాడుతూ టి చిన్న దేవదానం వివాదరహితుడని స్నేహశాలి, సౌమ్యుడు అని అన్నారు.



## టిడిపికి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధం

:- టిడిపి మండల అధ్యక్షులు తిరుపాల్ నాయుడు



**తుగ్గలి, జనవరి 28, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా టిడిపికి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని టిడిపి మండల అధ్యక్షులు తిరుపాల్ నాయుడు, ఉపాధ్యక్షుడు వెంకట్రాముడు చౌదరి, తెలుగు మహిళా మండలి అధ్యక్షురాలు ఈరమ్మలు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమంలో భాగంగా పోస్టర్లను ప్రజలకు పంచుతూ వైసిపి పాలనలో జరుగుతున్న ఆగడాలను ప్రతి ఇంటికి తిరిగి వివరిస్తూ ముందుకు కదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర సిఎం జగన్ ఒక్కసారి ఒక్కసారి అంటూ ఓట్లు వేయించుకుని గెలిచిన తర్వాత ప్రజలను నట్టేట ముంచారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో నిత్యావసర ధరలు పెరగడం వల్ల పేద, మధ్య తరగతి కుటుంబాల వారు జీవనం సాగించడం చాలా కష్టతరంగా మారిందన్నారు. ఇలాంటి అరాచక ప్రభుత్వ పాలన రాష్ట్రంలో కావాలా అంటూ ప్రజలను అడిగి తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. జగన్ పాలనలో విసిగిపోయి ప్రజలు రాష్ట్రంలో ఎన్నికల కోసం వేచి చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కొమ్ము వెంకటేష్, సర్పంచ్ విజయలక్ష్మి, మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, మాజీ ఎంపిటిసి ఆదిలక్ష్మి, తెలుగు యువత అధ్యక్షుడు సత్యప్రకాష్, గిరిగట్ల మల్లికార్జున, గిరప్ప, రంగస్వామి, క్లస్టర్ ఇంచార్జ్ సలేంద్ర, డీలర్ తిమ్మప్ప, రైతు సంఘం నాయకులు మైరాముడు, అమీనాబాద్ నాయకులు మధుబాబు, రమేష్, సతీష్, వెంకటేష్, కొండన్న, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కపటిలో చిరుధాన్యాలపై అవగాహన సదస్సు



**ఆదోని రూరల్, జనవరి 28, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కపటి గ్రామంలో వ్యవసాయ అధికారి పాపిరెడ్డి ఆధ్వర్యంలో చిరుధాన్యాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కెవికె శాస్త్రవేత్త లక్ష్మణ్, వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం గిరీష్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో చిరుధాన్యాల ప్రాముఖ్యత పెరుగుతుందన్నారు. కావున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2023ను చిరుధాన్యాల నామకరణం చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా రైతులకు చిరుధాన్యాల యొక్క ప్రాముఖ్యత, చిరుధాన్యాల వల్ల ఆరోగ్యానికి ఉపయోగాల గురించి వివరించడం జరిగిందన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు శ్రీలేఖ, గ్రామ రైతులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మెయిన్ రోడ్డుకు పొజిషన్ తెచ్చుకున్న నాయకుడిపై చర్యలు తీసుకోవాలి

**పత్తికొండ, జనవరి 28, ప్రభాతవార్త :** మెయిన్ రోడ్డుకు పొజిషన్ తెచ్చుకున్న టిడిపి నాయకుడిపై చర్యలు తీసుకోవాలని ఓటిఎస్ గృహ హక్కుదారులు కోరారు. వివరాల్లోకి వెళితే జగనన్న ప్రభుత్వం పేదలకు ఓటిఎస్ ద్వారా సంపూర్ణ గృహ హక్కు కి ంద రిజిస్ట్రేషన్ చేయించి ఇవ్వడం జరిగింది. అయితే మాజీ ఎంపిటిసి టిడిపి నాయకుడు తన అధికారాన్ని అడ్డు పెట్టుకుని మెయిన్ రోడ్డుకు పొజిషన్ తెచ్చుకుని తనకు గత ప్రభుత్వంలో 30సం॥ల క్రితం నుండి గుడిసె వేసుకుని నివాసం ఉంటున్నాడు అయితే కొట్టం రోడ్డు మీదకు రావడంతో రోడ్డుకు కూడా పొజిషన్ సర్టిఫికేట్ తీసుకుని రోడ్డుకు అడ్డంగా బండలు పాతడం జరిగింది. దీంతో అక్కడ అధికారులు సిసి రోడ్డు వేయలేకపోయారు. ఇదే విషయాన్ని లబ్దిదారులు ఆర్డీఓ మోహన్‌దాస్‌కు శనివారం వినతిపత్రం ద్వారా అందచేశారు. అయితే ఇన్ని రోజులుగా రోడ్డును ఆక్రమి ంచుకున్నా అధికారులు ఇంతవరకు పట్టించుకోకపోవడం చాలా భాదాకరమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్లే రోడ్డుకు అడ్డంగా బండలు పాతారని ఓటిఎస్ గృహ హక్కు దారులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని ఆర్డీఓను కోరారు. వెంటనే స్పందించిన ఆర్డీఓ మోహన్‌దాస్ పొజిషన్‌ను రద్దు చేయాలని విఆర్‌ఓకు చరవాణ ద్వారా చెప్పడం జరిగింది.

## టిడిపి పార్టీ ప్రక్షాళన దిశగా హొళగుంద మండల కమిటీ రద్దు..: త్వరలో నూతన మండల కమిటీ

**హొళగుంద, జనవరి 28, ప్రభాతవార్త :** 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఆలూరు నియోజకవర్గంలో పార్టీని మరింత అభివృద్ధి పరచడంలో భాగంగా హొళగుంద మండల కమిటీని రద్దు చేసి నూతన వర్గాన్ని ఎంపిక చేయాలని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి ఆదేశాలు వెలువ డ్డాయి. అందులో భాగంగా మొదట హొళగుంద మండల కమిటీని రద్దు చేసినట్లు తెలిపారు. నూతన కమిటీని త్వరలో మండల నాయకులు, ఇంచార్జ్ ఆధ్వర్యంలో ఎంపిక చేస్తామన్నారు. ఈ కమిటీల రద్దులో ఇదివరకు ఉన్న కమిటీ పనితీరు బాగానే ఉన్నా పార్టీని మరింత బలోపేతం, అభివృద్ధి చేయాలనే నెపంతో పార్టీ కోసం కష్టపడిన మరి కొంతమందికి అవకాశం ఇవ్వాలని అలాగే ఈ మధ్య సమయంలో బాదుడే.. బాదుడు.., ఇదేం ఖర్మ, ఇతర పార్టీ కార ్యక్రమాలను మండల కమిటీ సరైన దిశలో నిర్వహించకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెదేపా కార్యాలయం తెలిపింది. అలాగే నారా లోకేష్ యువగళం పాదయాత్ర ఆలూరుకు చేరేలోపు పార్టీని బల పటిష్టంలో భాగంగా నూతన కమిటీ ఎంపిక చేస్తామన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**బనగానపల్లెరూరల్, జనవరి28, ప్రభాతవార్త:** ప్రతి రోజు యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించవచ్చని యోగా గురువు ఇల్లూరి రామ్మూర్తి అన్నారు. శనివారం రథసప్తమిని పురస్కరించుకుని బనగానపల్లె పట్టణంలోని స్థానిక ఆర్యవైశ్య భవనం నందు తెల్లవారుజామున ప్రత్యేకంగా సూర్యనమస్కారాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా యోగా గురువు ఇల్లూరి రామ్మూర్తి మాట్లాడుతూ రథసప్తమి సందర్భంగా శనివారం ప్రత్యేకంగా 36సార్లు సూర్యనమస్కారాలు చేశామన్నారు. ప్రతి ఒక్కరి దినచర్యలో యోగాసనాలు ఒక భాగం కావాలన్నారు. ప్రతి రోజు యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంతోపాటు మానసిక ఉల్లాసం లభిస్తుందన్నారు. యోగా చేయడం వల్ల బీపీ, డయాబెటిస్, శ్వాసకోశ తదితర వ్యాధులను నియంత్రణ లో ఉంచుకోవచ్చన్నారు. బనగానపల్లె ఆర ్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని పోస్టాఫీస్ వద్ద ఉన్న వాసవి భవనం నందు ప్రతి రోజు యోగాసనాలు నేర్పించడం జరుగుతుందన్నారు. ఆసక్తి ఉన్నవారు ఎవరైనా ఈ యోగాసనాల కార్యక్రమానికి హాజరుకావచ్చన్నారు. తెల్లవారుజామున 5.30గంటల నుండి 7గంటల వరకు యోగాసనాల కార్యక్రమం జరుగుతుందన్నారు. అదే విధంగా గంటపాటు యోగాసనాలు, అరగంట ప్రాణయమం నేర్పిస్తామన్నారు. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె బార్ అసోసియేషన్ మాజీ ప్రెసిడెంట్ జడ్.వి.కృష్ణారెడ్డి, బొబ్బల మద్దిలేటిరెడ్డి, గోపాల్, బొబ్బల దివాకర్‌రెడ్డి, నుశి విష్ణువర్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం పట్టివేత....- ఒకరు అరెస్ట్



**ఆదోనిటౌన్, జనవరి28, ప్రభాతవార్త ;** ఆదోని సెబ్ అధికారులు శనివారం జరిపిన దాడుల్లో ఆదోని మండలంలోని సంతెకూడ్లూరు బస్టాప్ వద్ద అల్బనూరు గ్రామానికి చెందిన వి.నరసింహ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు సెబ్ సీఐ హరిక్రిష్ణ తెలిపారు. సదరు వ్యక్తి తన స్కూటిపై 192 కర్ణాటక మద్యం ప్యాకెట్లు, ఒక లగేజి బ్యాగులో రవాణా చేస్తుండగా గుర్తించి అతనిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఎవరైనా అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలించినా, విక్రయించినా అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. ఈ దాడుల్లో సెబ్ ఎస్ఐ శివప్రసాద్, సిబ్బంది ఉన్నారు.

## కమ్మసత్ర భవన నిర్మాణానికి భూమిపూజ

**మహానంది, జనవరి 27, ప్రభాతవార్తః** మహానంది క్షేత్రంలో కమ్మసత్ర భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. శనివారం కమ్మసత్రం అధ్యక్షులు పలుకూరి వెంకటకృష్ణారావు అధ్వర్యంలో ప్రత్యే క పూజ కార్యక్రమాలు నిర్వహించి భూమి పూజ చేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ మహానంది క్షేత్రంలో కమ్మసత్ర భవన నిర్మాణానికి దాతల సహకారంతో ఏర్పాటుచేస్తున్నట్లు ఆయన తెలిపారు. సుమారు రూ.6 కోట్లతో వసతి గదుల సముదాయం, కళ్యాణమండపం, అన్నదానమండపం నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. స్థలదాత ద్రోణవల్లి సీతారామయ్య దంపతులను కమ్మబంధువులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ట్రెజరర్ సాంబశివరావు, మాజీ సెక్రెటరీ రావెళ్ల సుబ్బారావు, కమ్మసత్రం రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు బ్రెయిలీ దినోత్సవ సందర్భంగా పోటీలు

**నంద్యాల రూరల్, జనవరి 27, ప్రభాతవార్తః** నంద్యాల పట్టణంలోని ఎస్పీజి మైదానంలో అంధుల పాఠశాలలో ఉన్న విద్యార్థులకు లూయి బ్రెయిలీ దినోత ్సవ వేడుకలు ఆదివారం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శనివారం అంధ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈపోటీల్లో గెలు పొందిన విజేతలకు దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు ఐఎంఎ రాష్ట్రశాఖ అధ్యక్షులు డా.ర విక్రుష్ణ అధ్వర్యంలో బహుమతులను అందజేయనున్నట్లు నిర్వాహకులు ఓబులేసు పేర్కొన్నారు. దివ్యా ంగులను మానవత్వంతో ప్రతిఒక్కరు దగ్గరకు చేర్చుకోవాల్సిన అవసరం ఉందని సమాజంలో వారి పట్ల చిన్నచూపు తగదని వారు కూడ సమాజంలో భాగమేనని ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత ఉద్యోగాలు కూడ చేస్తున్నారని పేర్కొన్నారు. ఆదివారం బహుమతులు ఇవ్వనున్నారు. కార్యక్రమంలో దివ్యాగుల సం క్షేమ సంఘం కో-ఆర్డినేటర్ రమణయ్య, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చంద్రమోహన్, ప్రాంతీయ చైర్మన్ కొట్టి చంద్రశేఖర్, క్లబ్ సీనియర్ సభ్యులు యూసుఫ్, తోట శ్రీనివాస్, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కనకశ్రీ యూత్ క్యాలెండర్లు ఆవిష్కరణ



**హొళగుంద, జనవరి 28, ప్రభాతవార్త :** కనకశ్రీ యూత్/మాదాసి-మాదారి కురువ రిజర్వేషన్ పరిరక్షణ సమితి క్యాలెండర్లను శనివారం మండల పరిధిలోని కోగిలతోట గ్రామంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కురువ బుజ్జమ్మ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్బంగా జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కురువ బుజ్జమ్మ మాట్లాడుతూ ఇలాగే మన కురువ సామాజిక వర్గం ఐక్యమత్యంతో ముందుకెళ్లాలన్నారు. కురువలు విద్య, రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా ఎదగాలని మన సామాజిక వర్గానికి నావంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు. అలాగే మండల కేంద్రమైన హొళగుందలో కురువ సంఘం గౌరవ అధ్యక్షులు కాలిక ప్రసాద్ ఆధ్వర్యంలో క్యాలెండర్లు ఆవిష్కరించడం జరిగింది. అలాగే పెద్దహ్యాట, సులువాయితో పాటు ఆయా గ్రామాల్లో కుల పెద్దల చేతుల మీదుగా క్యాలెండర్లు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కోగిలతోట ఉచ్చాన ్న, శేషప్ప, గాదిలింగ, నాగేంద్ర, లింగప్ప, యల్లప్ప, పెద్దహ్యాట మల్లయ్య, ఎర్రిస్వామి, పంపన్న, తిక్కప్ప, గర్జప్ప, ఈరన్న, వసికేరి, నాగరాజు, మూర్తి, శివ బసవ, వీరేష్, హొళగుంద పటెప్ప, శివలింగ, సిద్దలింగ, పెద్దమంజు, సిద్దప్ప, మల్లయ్య, పంపా, గాదిలింగ, మంజు, సులువాయి మర్రిస్వామి, మల్లి, శివబసప్ప, రంగస్వామి, బాబన్న, మల్లయ్య, గంగాధర, రాజశేఖర్, మంజు, గోసి ఈరన ్న, నరసప్ప, మల్లి, జనార్ధన్, సురేష్, అంబన్న, జడిమూర్తి, మహేష్, బోగోటి, శివలింగ, ఈరన్న, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సంఘాలపై ప్రభుత్వం కక్ష్యసాధింపు తగదు

:- పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి



**ఆలూరు, జనవరి 28, ప్రభాతవార్త :** ఉపాధ్యాయ సంఘాలపై ప్రభుత్వం కక్ష్యసాధింపు తగదని పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ఎమ్మార్సీ భవనంలో ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పట్టభద్రుల ఎమ్మెల్సీకి ఎన్నికల బరిలో రూ.కోట్లు ఖర్చు చేసేందుకు ప్రైవేటు వ్యక్తులు, ప్రధాన రాజకీయ పార్టీలు బరిలో దిగేందుకు సిద్ధంగా ఉన్నాయని ఆరోపించారు. ఢిల్లీలో సెంట్రల్ ఎన్నికల కమీషన్‌కు, 6జిల్లాల కలెక్టర్లకు ఫిర్యాదు చేశామన్నారు. విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు చేస్తున్న కుట్రను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయ, అధ్యాపక సమస్యలపై పోరాడే వారినే ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. పూటకో జీఓలతో ఉపాధ్యాయులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యలపై ఆందోళనలు, సమస్యలపై ప్రశ్నిస్తే చట్టాలు చేసి చర్యలు తీసుకుని అరెస్టులు చేయడం సరికాదని మండిపడ్డారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాజకీయ ప్రలోభాలకు తలొగ్గకుండ టీచర్స్ ఎమ్మెల్సీ బరిలో ఉన్న తనను పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం, సిపిఐ నాయకులు భూపేష్, నారాయణస్వామి, ఎస్‌టియు, యుటిఎఫ్ నాయకులు నాగరాజు, కాశీం, బంటనహాలు నాగరాజు, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు మైనా, మునిస్వామిలు పాల్గొన్నారు.

మోడల్ హాస్టల్స్ వార్డెన్స్‌ను కాంట్రాక్టు విధానంలోకి మార్చుచేయాలి :- రాష్ట్ర వ్యాప్తంగా ఏపి మోడల్ స్కూల్స్‌కు అనుబంధంగా ఉన్న గర్ల్స్ హాస్టల్స్‌లో ఔట్‌సోర్సింగ్ విధానంలో విధులు నిర్వహిస్తున్న వార్డెన్స్‌ను కాంట్రాక్టు విధానంలోకి మార్చుచేసి 24గంటల విధుల నుండి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ మోడల్ హాస్టల్స్ వార్డెన్స్‌ను అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సుధారాణి ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డికి వినతిపత్రం అందచేశారు.

## గర్భిణులకు గుడ్డు, పాలు ఇంటికి పంపిణీ చేయాలి

**పత్తికొండ, జనవరి 28, ప్రభాతవార్త :** అంగన్‌వాడి కేంద్రాల్లో గర్భిణి స్త్రీలకు ప్రభుత్వం ఇస్తున్నటువంటి గుడ్లు, పాలు వారి ఇంటికే పంపిణీ చేయాలని ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి నజీర్ అన్నారు. శనివారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శిశు సంరక్షక అధికారి రంగనాథ్ వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా నజీర్ మాట్లాడుతూ ప్రభుత్వం గర్భిణి స్త్రీలకు గుడ్లు, పాలు అందించడం జరుగుతుందని కానీ అవి కేవలం అంగన్‌వాడీలకే పరిమితం అవుతున్నాయని అంతేకాకుండ సరిగా ఉడికి ఉడకని గుడ్లు, నీళ్లతో కూడిన పాలు ఇవ్వడం వల్ల గర్భిణిస్త్రీలు వీటిపైన ఆసక్తి చూపడం లేదన్నారు. ఇలా తినడం వల్ల పుట్టబోయే పిల్లలు పౌష్టికాహార లోపంతో పుట్టే అవకాశాలు ఉన్నాయని కావున సంబంధిత అధికారులు దీనిపై విచారణ చేసి లోపాలను సరి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మోహన్, మండల సహాయ కార్యదర్శి మాభాష తదితరులున్నారు.

## గ్రామప్రజల ఆరోగ్యమే గ్రామ పంచాయతీ లక్ష్యం

:- సర్పంచ్ చలవాది రంగమ్మ

**హొళగుంద, జనవరి 28, ప్రభాతవార్త :** హొళగుంద గ్రామప్రజల ఆరోగ్యమే గ్రామ పంచాయతీ లక్ష్యమని మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చలవాది రంగమ్మ, పంచాయతీ కార్యదరి ్శ రాజశేఖర్ గౌడ్‌లు అన్నారు. శనివారం వారు మాట్లాడుతూ జాతర ఉత్సవాల సందర్భంగా గ్రామంలో 8రోజులు ప్రతివార్డులో ఫాగింగ్ చేయబడుతుందన్నారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయం వెనుక ఉన్న ఫిల్టర్‌బెడ్‌ను శుభ్రపరిచి శుద్దమైన నీటిని ప్రజలకు అందిస్తున్నామని పేర్కొన్నారు. గ్రామంలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ తదితర విష జ్వరాల బారిన ప్రజలు పడకుండ ముందస్తు జాగ్రత్తలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తనయుడు పంపాపతి, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ నిజాయితి



**నందికొట్కూరు, జనవరి 28, ప్రభాతవార్త:** తన ఆటోలో ప్రయాణించిన మహిళ రెడ్మి సెల్ ఫోన్, నగదు రూ.4500లు మరిచిపోయి వెళ్ళడంతో అతను వెతుకుతుండగా ఇంతలో ఆమె పోలీసులను ఆశ్రయించింది. దీంతో ఎస్సై ఎన్.వి.రమణ సిసి కెమరాలో చూచి ఆటోను గుర్తించారు. వెంటనే అతనిని స్టేషన్‌కు పిలిపించగా తన ఆటోలో మరిచిపోయింది వాస్తమేనని నిజాయితీగా నగదు.రూ.4500లు మరియు రెడ్మి సెల్‌ఫోన్ పోలీసులకు అప్పగించగా దానిని ఎస్సై పోగోట్టుకున్న సంజమ్మకు అప్పగించారు.

## ప్రభుత్వ మద్దతు ధరకు జొన్నల కొనుగోలు కేంద్రాల ఏర్పాటు : జాయింట్ కలెక్టరు

**నంద్యాల విద్య, జనవరి 27, ప్రభాతవార్తః** జిల్లాలో జొన్నల కొనుగోలు కేంద్రాలకు పౌరసరఫరాల సంస్థ ద్వారా మద్దతు ధరకు విక్రయించాలని జిల్లా జాయింట్ కలెక్టరు నిశాంతి అదేశాలు జారీచేసినట్లు సివిల్ సప్లయి జిల్లా మేనేజరు తెలిపారు. ప్రభుత్వం మద్దతు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అర్హులన్నారు. జొన్నలు మహేంద్ర రకం ఎన్‌టిజె-5, సి-43, రాయసూరు జొన్నలు ఎం-35-1, శ్రీశైల జొన్నల రకం ఎన్‌టిజె-4, ఎన్‌టిజె-2, ఎన్-13, ఎన్-14, ఎం-15, సిఎస్వీ-31, 41 రకాలను రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయడానికి అదేశాలు జారీచేశారు. రైతుసోదరులందరు తమ సమీప రైతు భరోసా కేంద్రాల యందు ఈక్రాఫ్, ఈకెవైసితో పాటు తమ పేర్లను నమోదుచేసుకోవాలని సూచించారు. తమపేర్లు నమోదుచేసుకున్న రైతులు మాత్రమే కొనుగోలుకు అర్హులు. పౌర సరఫరాల సంస్థ రైతులు పొలాల్లో, కలాల వద్దకు వెళ్లి జొన్నల నాణ్యతను పరిశీలించి కొనుగోలు చేయడం జరుగుతుంది. ప్రభుత్వం రైతు సంక్షేమం కోసమే పనిచేస్తున్న దరిమిలా అధికారులందరు రైతు భరోసా కేంద్రాల్లో నమోదుచేసుకున్న రైతులందరి దగ్గర జొన్నలు కొనుగోలు చేయాలని సూచించారు. జిల్లాలోని రైతులందరు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జేసి రైతులను కోరారు.

## అక్రమంగా రేషన్ బియ్యం విక్రయిస్తే చర్యలు తప్పవు

:-సిఐ కుంచాల శ్రీనివాసులు



**మంత్రాలయం, జనవరి 28, ప్రభాతవార్త:** నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయం, మాధవరం పోలిస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో ఎవరైనా ప్రభుత్వం పేదలకు అందిస్తున్న రేషన్ బియ్యాన్ని అక్రమంగా ఇతర రాష్ట్రాలకు తరలించి విక్రయిస్తే వారిపై కఠిన చర ్యలు తప్పవని సిఐ కుంచాల శ్రీనివాసులు అన్నారు. శనివారం మంత్రాలయం, మాధవరం పోలిస్ స్టేషన్‌లలో అక్రమంగా రేషన్ బియ్యం విక్రయిస్తున్న నిందితులకు కౌని ్సలింగ్ నిర్వహించారు. ఈ సందర్బంగా సిఐ మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడవద్దని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ బియ్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తామన్నారు. కేసు నమోదు చేయుటలో ఎవరి రెకమెండేషన్లు చెల్లవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు కిరణ్‌బాబు, వేణుగోపాల్‌రాజు సిబ్బంది వీరేష్, వీరాంజినేయులు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోఅప్‌డేట్ ఎన్నిక నిర్వహణ కోసం ప్రజా సభ్యులందరికి నోటీసులు

**మద్దికెర,జనవరి 28,ప్రభాతవార్త :** సంబంధిత మండల ప్రజా పరిషత్ సభ్యుని (కో అప్‌డేట్) ఎన్నిక నిర్వహణ కోసం మండల ప్రజా సభ్యులందరికి నోటీసులు ఇవ్వడం జరుగుతుందని ఎంపిడిఓ నరసింహారెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ద్వారా అధికారం పొందిన గెజిటెడ్ అధికారి ప్రత్యేక సమావేశానికి పిలుపునిస్తూ కోఅప్‌డేట్ ఎన్నిక నిర్వహణ కోసం నోటీసులు ఇవ్వబడుతుందని పరిషత్ ఏపి యొక్క సెక్షన్ 149(1)లోని క్లాజులు(ఐ)నుండి(4)లో పేర్కొనబడిందన్నారు. పంచాయతీ రాజ్ చట్టం 1994 30-1-2023న లేదా అంతకుముందు ప్రత్యేక సమావేశం తేదీ,సమయం మరియు సభ్యుని ఎన్నిక కోసం షెడ్యూల్ (సహ అప్‌డేట్):(ఎ) నామినేషన్లు రశీదు(బి) నామినేషన్ల పరిశీలన ఉదయం 10గంటలకు ముందు 3-2-2023న 10గంటల తర్వాత లేదా 12గంటల ముందు చెల్లుబాటు అయ్యే నామినేట్ అభ్యర్థుల జాబితా ప్రచురణ అభ్యర్థిత్వం ఉపసంహరణ సమయం ప్రమాణం మరియు ప్రవర్తన కోసం ప్రత్యేక సమావేశ సభ్యుడు(సహ అప్‌డేట్) 3-2-2023న మధ్యాహ్నం 1గంటకు ముందు గత ప్రత్యేక సమావేశాలలో ప్రమాణం చేయని సభ్యులు ఎవరైనా ఉంటే సంబంధిత నిబంధనలకు లోబడి ప్రమాణం చేస్తారన్నారు. పలితాల ప్రచురణ ఎన్నికలు పూర్తయిన వెంటనే కోఅప్‌డేట్ సభ్యులు అధ్యక్షుడు,ఉపాధ్యక్షులు, సభ్యులు,చైర్ పర్సన్,వైస్ ప్రెసిడెంట్ ఎన్నికల నిర్వహణ,ఏపి ప్రవర్తన యొక్క నియమం 4ప్రకారం సభ్యుడు(కోఅప్‌డేట్)ఎన్నిక కోసం కోరం పూర్తి చేయబడుతుందన్నారు. జడ్‌పిపి నియమాల అధ్యక్షులు 2006 చెల్లుబాటు అయ్యే నామినేటెడ్ అబ్యర్థుల జాబితాను సిద్ధం చేసిన తర్వాత నామినేషన్లు దాఖలు చేయకపోవడం లేదా అన్ని అభ్యర్థుల ఉపసంహరణ కారణంగా చెల్లుబాటు అయ్యే నామినేటెడ్ అభ్యర్థుల జాబితా సిద్ధం కాకపోతే, ప్రిసైడింగ్ అధికారి మరుసరి రోజు ఎన్నికల ప్రక్రియను చేపట్టాల్సిన అవసరం లేదన్నారు. ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించడానికి మరొక తేదీని రాష్ట్ర ఎన్నికల కమీషన్‌కు నివేదించబడుతుందని తెలిపారు.

## మహాసభలను జయప్రదం చేయండి

**హొలహర్వి,జనవరి 28,ప్రభాతవార్త :** ఏఐఎస్ఎఫ్ జిల్లా నిర్మాణ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి సిద్దు,వెంకటేష్‌లు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ప్రాథమిక పాఠశాల స్కూల్ ఆవరణలో మహాసభల కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 15,16వ తేదీల్లో ఎస్‌టియు కార్యాలయంలో నిర్మాణ మహాసభలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ మహాసభల్లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యావ్యతిరేక విధానాలపై పోరాటాలకు విద్యార్థులను సిద్ధం చేయడానికి జిల్లా నిర్మాణ మహాసభలు ఉపయోగపడతాయన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా నూతన జాతీయ విద్యావిధానాన్ని రాష్ట్రంలో ప్రవేశపెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఎయిడెడ్ పాఠశాలలను ప్రైవేటు పరం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా నిర్మాణ మహాసభలకు జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి 25మండలాల నుంచి విద్యార్థిని,విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మల్లారెడ్డి,లింగమూర్తి, మధు,గాదిలింగ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల్లో మమేకం కావడానికే నారా లోకేష్ పాదయాత్ర



**దేవనకొండ,జనవరి 28,ప్రభాతవార్త :** యువత,కర్షకులు,రైతులు,బడుగ,బలహీన వర్గాల సమస్యలు తెలుసుకుని ప్రజల్లో మమేకం కావడానికే తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరుతో పాదయాత్ర చేపట్టారని తెదేపా మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్ అన్నారు. శనివారం ఆలూరు తెదేపా ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు దేవనకొండ నుంచి టర్నింగ్ దాకా పాదయాత్ర చేసి శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర 101టెంకాయలు కొట్టడం జరిగింది. అలాగే నందమూరి తారకరత్న త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారా లోకేష్ పాదయాత్రతో వైసిపి పార్టీకి వెన్నులో వణుకు మొదలైందని పాదయాత్ర విజయవంతం అవుతుందన్నారు. చీకటి జీఓ 1ని తెచ్చి పాదయాత్రను అడ్డుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. ఇలాంటి జీఓలు ఎన్ని తెచ్చినా చంద్రబాబు రోడ్‌షోలకు,పాదయాత్రకు వచ్చే జన ప్రభంజనాన్ని ఆపలేరన్నారు. సైకో పోవాలంటే సైకిల్ రావాలని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నాయకులు బడిగింజల రంగన్న,ఉచ్చీరప్ప,డీలర్ బండ్లయ్య,మల్లయ్య, రామారావునాయుడు, జనార్ధన్‌రెడ్డి,రమణారెడ్డి,బడేసాహెబ్, మల్లికార్జునగౌడ్,టౌన్ ప్రెసిడెంట్ మస్తాన్,వెంకటస్వామి గౌడ్,తెలుగు యువత అధ్యక్షులు రాజాసాహెబ్,పొట్లపాడు వెంకటేష్,పల్లెదొడ్డి ఎంపిటిసి తిమ్మప్ప ,కరిడికొండ సర్పంచ్ హనుమంతు,రాజగోపాల్‌గౌడ్,టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి పెద్దయ్య, నాగరాజుగౌడ్, బండగట్టు సుంకన్న,చాంద్,ఐటిడిపి మండలాధ్యక్షుడు రామాంజి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కూలీలు ఉపాధి పనులను వినియోగించుకోండి - ఏపిఓ మాధవశంకర్



**చిప్పగిరి,జనవరి 28,ప్రభాతవార్త :** గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని ఉపాధి కూలీలకు ఏపిఓ మాధవ శంకర్ తెలిపారు. శనివారం రామదుర్గం, నేమకల్లు గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఉపాధి పనులు జరుగుతున్నాయన్నారు. నేమకల్ పంచాయతీలో దాదాపు ప్రతిరోజు 300మంది కూలీలు పని చేస్తున్నారన్నారు. రాబోవు రోజుల్లో ఇంకా కూలీల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు. నిర్దేశిత కొలతల మేరకు పనిచేస్తే రోజుకు రూ.250లు వేతనం వస్తుందన్నారు. ఇతర ప్రాంతాలకు వలస వెళ్లి ఇబ్బంది పడకుండ గ్రామాల్లోనే ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని,ప్రతి ఒక్కరికి ఉపాధి పనులు కల్పిస్తామన్నారు. చెక్‌డ్యాములలో పూడికతీత పనులు చేపట్టాలని పని ప్రదేశంలో కూలీలకు ఇబ్బంది కలుగకుండ సౌకర్యాలు కల్పించాలని ఉపాధి సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ మారుతి,నాగరాజులు పాల్గొన్నారు.

## 30న మండల ప్రజా పరిషత్ ప్రత్యేక సమావేశం

**ఆలూరు,జనవరి 28,ప్రభాతవార్త :** ఈ నెల 30న ఆలూరు మండల ప్రజా పరిషత్ ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ అల్లాబకాష్ తెలిపారు. శనివారం ఆయన ఓ పత్రిక ప్రకటన ద్వారా మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీన ప్రత్యేక సమావేశానికి మండల ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులందరు హాజరు కావాలని కోరారు. ఆలూరు మండల పరిషత్ అధ్యక్షులు స్థానం ఖాళీగా ఉన్నందున ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఆలూరు మండలంలోని ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులందరికి తెలియజేయడం ఏమనగా మండల పరిషత్ అధ్యక్షులు ఖాళీగా ఉన్న స్థానంలో ఉన్న ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులందరు మండల పరిషత్ అధ్యక్షుల ఎన్నిక నిమిత్తం 30న ఉదయం 11గంటలకు మండల పరిషత్ సమావేశ భవనం నందు ఎన్నికల ప్రక్రియ నిమిత్తం ప్రత్యేక సమావేశం మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని పేర్కొన్నారు.

## హెచ్‌ఐవి భాదితులకు అండగా ఉంటాం

:- వైసిపి యువ నాయకులు జయమనోజ్‌రెడ్డి



**ఆదోని,జనవరి 28,ప్రభాతవార్త :** హెచ్‌ఐవి భాదితులకు ఏ ఇబ్బంది కలిగినా సహాయం అందించి అండగా ఉంటామని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి తనయుడు,వైసిపి యువ నాయకుడు వై జయమనోజ్‌రెడ్డి అన్నారు. శనివారం ఆర్‌డిప్ స్వచ్చంధ సంస్థ-టిఐ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి సహకారంతో హెచ్‌ఐవి భాదితులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జయమనోజ్‌రెడ్డి మాట్లాడుతూ హెచ్‌ఐవి వారికి ఇళ్ల స్థలాలు,పెన్షన్ల గురించి సహాయం చేస్తామన్నారు. హెచ్‌ఐవి భాదితులు పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. అనంతరం పిఎం మాలిక్ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్టా భాస్కర్ ప్రతాప్,రఘునాథ్‌రెడ్డి,శ్రీనివాసులు,ఆర్‌డిప్ సిబ్బంది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అలవెన్స్‌ల పదోన్నతుల స్థానంలో శాశ్వత పదోన్నతుల ఉత్తర్వులు ఇవ్వాలి

**కర్నూలు విద్య, జనవరి 28, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల ఎస్ జి టి లకు ఏపీ సబర్నెట్ సర్వీసు రూల్స్‌కు విరుద్ధంగా అభద్రతాభావంతో కూడిన చరిత్రలో ఎన్నడు చూడని అలవెన్స్ పదోన్నతులు కల్పించారని, వీటి స్థానంలో వెంటనే తాత్కాలిక/శాశ్వత పదోన్నతుల ఉత్తర్వులు ఇవ్వాలని ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు ఎస్ గోకారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సలాం ఖాన్ ఎస్టీయు భవనం నందు జిల్లా ప్రధాన కార్యదర్శి టికే జనార్ధన్ అధ్యక్షతన జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాలు, అస్తవ్యస్త విధానాలతో విద్యావ్యవస్థ తిరోగమణ దిశలో ఉందని అవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు పదోన్నతుల విషయంలో మంత్రులు ఇవి పదోన్నతులు అని అధికారులు ఇవి పని సర్దుబాటు అని ద్వంద వైఖరి ప్రదర్శిస్తున్నారని పేర్కొన్నారు. వారంలో సిపిఎస్ రద్దుచేస్తామన్న హామిని ప్రభుత్వం నిలబెట్టుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న పిఆర్సీ, డిఎ బకాయిలు జడ్పి పిఎఫ్, ఏపీజిఎల్ఐ లోన్ల బకాయిలు, మెడికల్ ఎంబర్స్‌మెంటు బకాయిలు, అర్జిత సెలవుల నగదు బకాయిలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని, కస్తూరిబా గాంధీ ఉపాధ్యాయులకు యం టి ఎస్ స్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు ప్రతినెల 1వ తేదినే జీతాలు చెల్లించాలన్నారు. సమావేశంలో రాష్ట్ర మైనార్టీ కన్వీనర్ ముదాసీర్ అహమ్మద్,నాగరాజు, షఫీ, శ్రీధర్, సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కమీషన్‌కు వినతి పత్రాలను అందించేందుకు వాల్మీకులు తరలిరండి..

:-పార్టీలకతీతంగా వాల్మీకుల హక్కులను సాధించుకుందాం..



**కోసిగి, జనవరి 28, ప్రభాతవార్త :** వాల్మీకులను ఎస్టీ జాబితాలోకి చేర్చేందుకు ప్రభుత్వం నియమించిన ఏక సభ్య సంఘ కమీషన్‌కు వాల్మీకులందరు వినతి పత్రాలను అందించేందుకు పార్టీలకతీతంగా పెద్దఎత్తున తరలి రావాలని కోసిగి వాల్మీకి నవసంకల్పం నాయకులు కోరారు.. శనివారం వాల్మీకి నవసంకల్పం అధ్యక్షులు కాంట్రాక్టు నాగరాజు ఆధ్వర్యంలో వాల్మీకి సంఘాల సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 30వ తేది సోమవారం బోయ వాల్మీకుల సమస్యల అధ్యాయనం కోసం అలాగే వినతి పత్రాలను స్వీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏక సభ్య సంఘ కమీషన్‌ను నియమించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారన్నారు.. ఇందులో భాగంగా ఈ నెల 30వ తేదిన కర్నూలులోని జిల్లాపరిషత్తు ఆవరణంలో రిటైర్డ్ ఐఎఎస్ అధికారి, కమీషనర్ శామ్యూల్ ఆనంద్‌కుమార్ నేతృత్వంలో ఈ కమీషన్ వస్తుందన్నారు.. కావున జిల్లాలోని వాల్మీకులందరూ పార్టీలకతీతంగా ఈ కమీషన్ ఎదుట హాజరై పెద్ద ఎత్తున తరలి వచ్చి ఎస్టీ రిజర్వేషన్‌పై పలు వినతి పత్రాలను అందించాల్సిందిగా కోరారు..వాల్మీకులు ఎదుర్కొంటున్న సమస్యలను ఏక సభ్యకమీషన్ సభ్యులరు వివరించాల్సిందిగా కోరారు.. ఈ సమావేశంలో వాల్మీకి నాయకులు హోళగుందకోసిగయ్య, ముకుందా కృష్ణమూర్తి, బాపురం అంజి, తిక్కయ్య, డ్రైవర్ అంజి, ఈరన్న, తదితరులు పాల్గొన్నారు..

## మహానందీశ్వరుని సన్నిధిలో పారిశ్రామికవేత్త పూజలు

**మహానంది, జనవరి 27, ప్రభాతవార్త:** ప్రముఖ శైవక్షేత్రమైన మహానందీశ్వరుని దర్శనార్థం పుంగనూరుకు చెందిన పారిశ్రామికవేత్త రామచంద్రయాదవ్ వచ్చారు. ఆలయదర్శనానికి వచ్చిన ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బిసి, ఎస్టీ, బడుగు, బలహీనవర్గాల ప్రజలను రాజకీయ నాయకులు ఓటుబ్యాంకుగా వాడుకుంటున్నారే తప్పా వారి ప్రయోజనాలకు కృషిచేయడం లేదన్నారు. రాయలసీమ జిల్లాలోని రైతులకు సాగునీరు అందించేందుకు నిర్మించదలచిన ఐకాన్‌బ్రిడ్జి బదులు బ్రిడ్జికమ్ బ్యారేజి నిర్మించాలని తలపెట్టిన ఛలో సంగమేశ్వర యాత్రలో పాల్గొనడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ అధికారులు తదితరులున్నారు.

## దేశాన్ని విశ్వగురువుగా ప్రతిష్టించుటకు సంకల్ప బద్దులు కావాలి

**కర్నూలు న్యూసిటి, జనవరి 27, ప్రభాతవార్త:** దేశం, దేవుడు వేరుకాదని విద్యార్థులు తమలోని ని ద్రాణమైన శక్తులను జాగృతపరిచి తల్లిదండ్రులతో పాటు గ్రామానికి, దేశానికి సేవచేసి ఈదేశాన్ని విశ్వగురువుగా ప్రతిష్టించడానికి సంకల్పబద్దులు కావాలని పీఠాధిపతులు రామానుజ జీయర్ స్వామిజీ పేర్కొన్నారు. రథసప్తమి పర్వదినాన్ని పురష్కరించుకొని తిరుమల తిరుపతి దేవస్థానం,ఇండస్ మాంటిస్సోరి పాఠశాలల సంయుక్త నిర్వణలో పాఠశాల ప్రాంగణంలో రథసప్తమి వేడుకలు ఘనంగ నిర్వహించారు.ముందుగా పాఠశాల విద్యార్థులచే నిర్వహించిన స్వాగత నృత్యం, సూర్యనమస్కారాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. ఈసందర్భంగా విజయవాడ అష్టాక్షరి మహామంత్ర పీఠం పిఠాధిపతులు పరమహంస పరివ్రాజాకాచార్యులు శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామిజీ విద్యార్థులకు అనుగ్రహభాషణం చేశారు. కార్యక్రమంలో మాంటిస్సోరి విద్యాసంస్థల డైరెక్టరు కెఎన్‌వి రాజశేఖర్, ఇండస్ విద్యాసంస్థల కరస్పాండెంట్ డా.గాయినీ రాజశేఖర్,మేనేజర్ విల్సన్ అగస్టీన్,ప్రధానాచార్యులు మీనాక్షీ విల్సన్ అగస్టీన్, ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి, యోగ మాస్టర్, హిందూప్రచార సమితి జిల్లాశాఖ కార్యనిర్వాహకులు మల్లు వెంకటరెడ్డితో పాటు పాఠశాలల బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## అటవీ పరిజ్ఞానంపై విద్యార్థులకు విహారయాత్ర



**బండిఆత్మకూరు, జనవరి 27, ప్రభాతవార్త:** విద్యార్థి దశలోనే అటవీ సంబంధిత విషయాలపై పరిజ్ఞానం అలవర్చుకోవాలని అటవీశాఖ అధికారి నాసిర్‌ఝా తెలిపారు. శనివారం స్థానిక రాఘవేంద్ర స్కూల్ విద్యార్థులతో స్థానిక అటవీశాఖ కార్యాలయ అవరణలో విద్యార్థులకు అటవీ పరిజ్ఞానంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి విహారయాత్ర ఏర్పాటు చేశారు. వైయస్ఆర్ స్మృతివనంలో విద్యార్థులను విహారయాత్రకు తీసుకెళ్లి అక్కడ అటవీశాఖ అధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో విద్యార్థులకు పలు సూచనలు చేసి అటవీ పరిరక్షణకు ప్రతిఒక్కరు కృషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో వెటర్నరీ వైద్యాధికారి అనుషా, అటవీశాఖ అధికారులు పట్టాభి, రామకోటి, సుభాష్, తేజ, రవీంద్రనాయక్,ప్రసన్న, హైమావతీ, రాఘవేంద్ర స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దేశాన్ని విశ్వగురువుగా ప్రతిష్టించుటకు సంకల్ప బద్దులు కావాలి

**కర్నూలు న్యూసిటి, జనవరి 27, ప్రభాతవార్త:** దేశం, దేవుడు వేరుకాదని విద్యార్థులు తమలోని ని ద్రాణమైన శక్తులను జాగృతపరిచి తల్లిదండ్రులతో పాటు గ్రామానికి, దేశానికి సేవచేసి ఈదేశాన్ని విశ్వగురువుగా ప్రతిష్టించడానికి సంకల్పబద్దులు కావాలని పీఠాధిపతులు రామానుజ జీయర్ స్వామిజీ పేర్కొన్నారు. రథసప్తమి పర్వదినాన్ని పురష్కరించుకొని తిరుమల తిరుపతి దేవస్థానం,ఇండస్ మాంటిస్సోరి పాఠశాలల సంయుక్త నిర్వణలో పాఠశాల ప్రాంగణంలో రథసప్తమి వేడుకలు ఘనంగ నిర్వహించారు.ముందుగా పాఠశాల విద్యార్థులచే నిర్వహించిన స్వాగత నృత్యం, సూర్యనమస్కారాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. ఈసందర్భంగా విజయవాడ అష్టాక్షరి మహామంత్ర పీఠం పిఠాధిపతులు పరమహంస పరివ్రాజాకాచార్యులు శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామిజీ విద్యార్థులకు అనుగ్రహభాషణం చేశారు. కార్యక్రమంలో మాంటిస్సోరి విద్యాసంస్థల డైరెక్టరు కెఎన్‌వి రాజశేఖర్, ఇండస్ విద్యాసంస్థల కరస్పాండెంట్ డా.గాయినీ రాజశేఖర్,మేనేజర్ విల్సన్ అగస్టీన్,ప్రధానాచార్యులు మీనాక్షీ విల్సన్ అగస్టీన్, ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి, యోగ మాస్టర్, హిందూప్రచార సమితి జిల్లాశాఖ కార్యనిర్వాహకులు మల్లు వెంకటరెడ్డితో పాటు పాఠశాలల బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## రామాలయంలో రథసప్తమి వేడుకలు

**నంద్యాల హాస్పటల్, జనవరి 27, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలోని రామాలయంలో రథసప్తమి వేడుకలు శనివారం శ్రీభగవత్ సేవా సమాజ్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సంవత్సరానికి ఒకసారి జరిగే రథసప్తమి వేడుకలు రామాలయంలోని కలియుగ ప్రత్యక్షదైం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో లోకకళ్యాణం నిర్వహించారు. ప్రతిసంవత్సరం జరిగే సూర్య అరాధన, సూర్య నమస్కారాలు, శ్రీలక్ష్మీగణపతి, శ్రీధన ్వంతరి, శ్రీనవగ్రహా, శ్రీసుదర్శన, అరుణహోమం వంటి విశేష కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. భగవత్‌సేవా సమాజ్ నిర్వాహకులు సముద్రాల సూరయ్య, వంకదార మదుసూదన్‌రావు, మాఘం గురుప్రసాద్, నరాల జయచంద్రారెడ్డి, దేవరశెట్టి శ్రీనివాస్ తదితరులు ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు స్వామివారికి దివ్య మంగళహారతులు సమర్పించి హోమం అనంతరం పూర్ణహుతి కార్యక్రమం నిర్వహించారు. సూర్యభగవానునికి అత్యంత ప్రీతీకరమైన ఆర్ఘ్యం మరియు అరుణహోమం కార్యక్రమాలు అత్యంత సాంప్రదాయ రీతిలో జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శివదీక్ష పూజలు

**ఆలూరు,జనవరి 28,ప్రభాతవార్త :** పట్టణంలోని కోటవీధిలో వెలసిన శ్రీ భీమలింగేశ్వర స్వామి దేవాలయంలో శివస్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం గురుస్వాములు శివస్వామి ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుండే స్వామివారికి పంచామృతాభిషేకం,బిల్వార్చన,శివ అష్టోత్తర,శతనామవలి, మహామంగళారతి తదితర విశిష్ట పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందచేశారు. గురుస్వామి శివస్వామి మాట్లాడుతూ శివస్వాములు శివదీక్షతో శివుడి అనుగ్రహం పొందుతారన్నారు.

## తొలగించిన విజయ పాల డైరీ కార్మీకులను విధుల్లోకి తీసుకోవాలి

**వెలుగోడు,జనవరి 28,ప్రభాతవార్త:** నంద్యాల, కర్నూలు జిల్లాలో తొలగించిన విజయ పాల డైరీ కార్మీకులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. శనివారం స్తానిక రెవెన్యూ కార్యాలయం వద్ద ధర్నా చేసి తహాసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, రైతు సంఘం నాయకులు నాగేంద్రుడు మాట్లాడుతు విజయ డైరీలో కార్మీకులు తమ హక్కుల కోసం తమ సమస్యల సాధన కోసం యూనియన్ పెట్టుకొని డిమాండ్స్ కోరుతారనే కోపంతో విజయ డైరీ యాజమాన్యం 20 ఏళ్ళుగా పని చేస్తున్న కార్మీకులను తొలగించి వైకాపా ప్రభుత్వం తమ నిజస్వరూపాన్ని చూపిందన్నారు. వెంటనే కార్మీకులను విధుల్లోకి తీసుకోవాలని నంద్యాల జిల్లా కలెక్టర్ ఏపిఎల్‌డిసిఎల్‌కు ఎన్ని సార్లు విన్న వించిన పరిష్కార చర్యలు తీసుకోలేదని, నాలుగు నెలలుగా కార్మీకులు వివిధ సంధర్భాలలో యాజమాన్యంతో మేము ఏతప్పు చేయలేదని ఎందుకు తొలగిస్తారని అడిగితే మా సంస్థల్లో యూనియన్లు ఉండకూడదని, మేము ఏది చెబితే అదే జరగాలని అనే అధికార దర్పంతో కార్మీకులను భయబ్రాంతులకు గురి చేస్తున్నారని వారు ఆరోపించారు. జిల్లా ఉన్నతాధికారులు లేబర్ చట్టాలు అమలు కాకపోయిన పట్టించుకోవడం లేదని,, కనీసం డైరీల వైపు కన్నెత్తి చూడడంలేదని, ఇప్పటికైన స్పందించి తొలగించిన కార్మీకులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని లేని పక్షంలో ఆంధోళన ఉదృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామాంజనేయులు, మహామ్మద్‌రఫీ, నాగమోహన్, ఎర్రబాషా,రాములజాన్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి,నీరు పరీక్షల ల్యాబ్ సద్వినియోగం చేసుకోండి

**మద్దికెర,జనవరి 28,ప్రభాతవార్త :** మండలంలోని రైతులు,కృషి విజ్ఞాన కేంద్రం బనవాసి నందు మట్టి,నీరు పరీక్షల ల్యాబ్ అందుబాటులో కలదని దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి హేమలత అన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ మట్టి,నీరు పరీక్షలు చేయించుకోవాలనుకున్న రైతులు తమ పొలం యొక్క మట్టి,నీటి శాంపిల్స్‌ను తీసుకుని కృషి విజ్ఞాన కేంద్రం బనవాసి వారిని సంప్రదించాలన్నారు. ఈ మట్టి పరీక్షల ద్వారా మీ పొలంలోని నేలలో ఉన్నటువంటి పోషకాల లభ్యత గురించి తెలుసుకోవచ్చున్నారు. ముఖ్యంగా నేలలో ఉన్నటువంటి సేంద్రీయ కర్బనం, ఉదజని సూచిక,లవణ శాతం,నత్రజని,భాస్వరం,పొటాష్ మూలకాలు ఎంత మోతాదులో ఉన్నాయో తెలుసుకోవచ్చున్నారు. మీ నేల ఆరోగ్య పరిస్థితి, పోషకాల లభ్యతను బట్టి ఏయే పంటలు వేసుకోవాలి,ఎరువులు ఎంత మోతాదులో వాడాలో సంబంధిత శాస్త్రవేత్తలు సలహాలు ఇస్తారన్నారు. మట్టి పరీక్ష ధర రూ.100లు(ఒక శాంపిల్‌కు),నీటి పరీక్ష ధర రూ.60లు(ఒక శాంపిల్‌కు) ఈ పరీక్షల కోసం మీకు మట్టి మరియు నీటి శాంపిళ్ల సేకరణలో ఏమైన సందేహాలుంటే రైతుభరోసా కేంద్రంలో సంప్రదించాలన్నారు.

## జగనన్న ఇంటి నిర్మాణ వ్యయాన్ని రూ.5లక్షలకు పెంచాలి



**దేవనకొండ,జనవరి 28,ప్రభాతవార్త :** జగనన్న ఇంటి నిర్మాణ వ్యయాన్ని రూ.5లక్షలకు పెంచాలని సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి ఎం నరసారావు డిమాండ్ చేశారు. టిడ్కో ఇళ్లు,జగనన్న కాలనీల్లో భాధితుల పక్షాన సిపిఐ పోరుబాట కార్యక్రమంలో భాగంగా శనివారం దేవనకొండలో పట్టణ కార్యదర్శి ఎం నెట్టేకల్ ఆధ్వర్యంలో ప్రజాసంఘాల భాద్యులతో కలిసి సిపిఐ పోరుబాట కార్యక్రమంలో భాగంగా జగనన్న లబ్ధిదారుల ఇళ్లకు తిరుగుతూ సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణం చేపట్టిన లబ్ధిదారులందరికి ఇసుక,సిమెంటు ఉచితంగా అందచేయాలని అలాగే కాలనీల సముదాయాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి లబ్ధిదారులకు తక్షణమే అందచేయాలని కోరారు. టిడ్కో గృహాలు, జగనన్న ఇళ్ల నిర్మాణాలు,లబ్ధిదారుల సమస్యలపై సిపిఐ పోరుబాట కార్యక్రమంలో భాగంగా 30న లబ్ధిదారులతో కలిసి మండల,నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో రౌండ్‌టేబుల్ సమావేశాలు,ఫిబ్రవరి 6న కలెక్టరేట్‌ల వద్ద ధర్నాలు,జనవరి 22న విజయవాడలో మహాధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భాదితుల పక్షాన సిపిఐ పార్టీ నిర్వహించే ఆందోళనలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి వి రాజశేఖర్,ప్రజాసంఘాల నాయకులు సురేష్,సుల్తాన్,కోదండ,మహబూబ్ భాష,నరేష్,రాజన్న,రాముడు తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయులు వృత్తి పన్ను చెల్లించాలని నోటీసులు ఇవ్వడం దారుణం

:- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలకంఠప్ప



**ఆదోని రూరల్,జనవరి 28,ప్రభాతవార్త :** పాత్రికేయులు వృత్తి పన్ను రూ.2500లు చెల్లించాలని వాణిజ్య పన్నుల శాఖ అధికారులు నోటీసులు ఇవ్వడం దారుణమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ నీలకంఠప్ప మండిపడ్డారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అసలే చాలీచాలని జీతాలతో పనిచేసే పాత్రికేయులు మండల రిపోర్టర్స్‌పై మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్లుగా ఉందని అసలే జీతాలు లేకుండా పనిచేసే జర్నలిస్టులపై వృత్తిపన్ను విధించడం దారుణమని వాపోయారు. నిజాన్ని నిక్క చూపి ప్రజలకు ప్రతిక్షణం సమాచారం అందించే వృత్తిలో ఉన్న విలేకర్లపై ఇలాంటి దారుణమైన నిర్ణయాలు తీసుకోవడం ఈ వైసిపి ప్రభుత్వానికే చెల్లు అని ధ్వజమెత్తారు. ప్రజా ప్రయోజనాల కోసం వారి జీవితాలను పణంగా పెట్టి ప్రతిరోజు అన్యాయాన్ని ఎత్తి చూపిస్తూ పనిచేసే వృత్తిలో ఉన్న పాత్రికేయులకు పక్కా ఇళ్లు నిర్మించాలని అలాగే వారి పిల్లలకు విద్య అవసరాలు నిమిత్తం ఫీజులో రీయింబర్స్‌మెంట్ కల్పించాలని, రైలులో ప్రయాణించేందుకు 50శాతం రాయితీ ఉండేదని దానిని పునరుదర్దరించాలని డిమాండ్ చేశారు. పాత్రికేయులపై పన్నులు వేయడం సరైందికాదని ప్రభుత్వం పునరాలోచించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యనిర్వాహక అధ్యక్షులు దిలీప్‌దోకా, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి మారుతిరావు,పట్టణ ప్రధాన కార్యదర్శి సాయినాథ్, యువజన నాయకులు దేవిశెట్టి వీరేష్,ఇర్ఫాన్,రాము తదితరులు పాల్గొన్నారు.

## ఫేస్ యాప్ నుంచి మున్సిపల్ కార్మీకులకు మినహాయించాలి




కుర్చీకి వినతి పత్రం ఇస్తున్న నాయకులు

**ఆత్మకూరు,జనవరి 28,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెడుతున్న ఏ.పి.ఎఫ్.ఆర్.ఎస్. నుంచి మున్సిపల్ కార్మీకులకు మినహాయించాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు శ్రీనువాసులు డిమాండ్ చేశారు. శనివారం స్తానిక మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మీకులు, నాయకులు ధర్నా నిర్వహించి వినతి పత్రం ఇచ్చారు. వినతి పత్రం ఇచ్చేందుకు వెళ్ళగా కమీషనర్ అందుబాటులో లేరు. టౌన్ ప్లానింగ్ అధికారి సునీల్‌కుమార్‌కు ఇవవ్వబోగా ఆయన నిరాకరించడంతో కమీషనర్ కుర్చికి వినతి పత్రం అతికించారు. అనంతరం నాయకులు మాట్లాడుతు రోజుకు నాలుగు సార్లు కార్మీకుల ముఖ హాజరు చేయాలనే పద్దతి సాధ్యం కాదన్నారు. అలాగే కార్మీకులకు ఈపిఎఫ్ అమౌంట్‌ను వారి ఖాతాలలో జమచేయాలని, అదే విధంగా ఇఎస్ఐ కార్డులను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కటారిబాబు, పి.దొరసాని, ఏసేపు, ఎం.నాగరాజు,అంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల సత్ర స్థలంకు ఉత్తర్వులు మంజూరు



**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి28, ప్రబాతవార్త :** శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో మాదిగల నిత్యఅన్నదాన సత్ర స్థలం మంజూరుకు దేవదాయశాఖ కమీషనర్ హరిజవహర్‌లాల్ ఉత్తర్వులను మంజూరు చేయడం జరిగిందని ఆదిజాంబ ఆరుందతీయ హిందూ మాదిగ అన్నసత్రం ఆధ్యక్షులు గుంటు సవమ్మ శనివారంనాడు విలేకర్లకు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లడుతూ ఇప్పటి వరకు అన్ని కులాలకు దేవస్థానం పరిదిలో సత్రాలు ఉండడం జరిగిందని ఇప్పటి వరకు మాదిగలకు అన్నదానసత్రం లేదని పేర్కన్నారు. కాగా తమ విన్నపాన్ని దేవదాయశాఖ ఉన్నతాదకారులు పరిశీలించి సత్రంకు స్థలం మంజూరు చేసినందుకు ప్రత్యేకమైన ధన్యవాదములు తెలిపారు.

## నారా లోకేష్ పాదయాత్రలో మల్లికార్జున చౌదరి



ఆలూరు, జనవరి 28, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యువగళం పాదయాత్రలో భాగంగా శనివారం ఇచ్చాపురం సమీపంలో ఆలూరు తెదేపా రాష్ట్ర కార్యదర్శి మల్లికార్జున చౌదరి నారా లోకేష్‌ను కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా మల్లికార్జున చౌదరి మాట్లాడుతూ నారాలోకేష్ చేపట్టిన పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని పేర్కొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత మనదే ; ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**మిడుతూరు, జనవరి28, ప్రభాతవార్త ;;** ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించాల్సిన బాధ్యత మనదేనని నియోజకవర్గ ఎమ్మెల్యే తొగరు ఆర్థర్ అన్నారు. మండలంలోని సుంకేసుల గ్రామంలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యలను ఇంటి వద్దకు వెళ్లి వాలంటీర్లు గుర్తించాలన్నారు. అప్పుడే గ్రామ సచివాలయ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందన్నారు. సీఎం జగన్ రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నారని, వాటిపై ప్రజలకు మరింత అవగాహన కల్పించే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు వంగాల సిద్ధారెడ్డి, పుల్లయ్య, ఎర్రనాగుల వెంకట్, గోవర్ధన్‌రెడ్డి, నాగన్న, ఇనాయతుల్లా, సాదిక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వలసల నివారణకు ప్రత్యేక ప్రణాళికను రూపొందించండి - జిల్లా కలెక్టర్



**కర్నూలు, జనవరి 28, ప్రభాతవార్త :** పశ్చిమ ప్రాంతం లో వలసల నివారణకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించి రెండు రోజుల్లోపు తనకు అందచేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆదోని ఏరియా డెవలప్మెంట్ పై సంబంధిత జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ పి. కోటేశ్వర రావు జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా పశ్చిమ ప్రాంతం లో జరుగుతున్న వలసలను నివారించేందుకు వీలుగా ప్రత్యేక చర్యలను చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు.. అందుకు వీలుగా, ఎక్కువ మందికి ఉపాధి కల్పించే దిశగా, వ్యక్తిగతంగా లబ్ది కలిగే విధంగా సంబంధిత శాఖలు ప్రణాళికను రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు.. ఈ ప్రణాళికను ప్రభుత్వానికి సమర్పించి, నిధుల విడుదలకు చర్యలు తీసుకుంటామన్నారు. మైక్రో ఇరిగేషన్ కు సంబంధించి సబ్సిడీ శాతాన్ని పెంచడం వల్ల రైతులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, ఆ దిశగా ప్రణాళిక తయారు చేయాలని జిల్లా కలెక్టర్ మైక్రో ఇరిగేషన్ అధికారులకు సూచించారు. హార్టికల్చర్ కు సంబంధించి ఎగ్జాటిక్ పూలు మరియు పండ్లు పెంచే దిశగా చర్యలు తీసుకోవడంతో పాటు వాటర్ హార్వెస్టింగ్ ద్వారా ఫామ్ పాండ్స్, కమ్యూనిటీ ఫామ్ పాండ్స్ ఏర్పాటు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.. బ్యాంబు మిషన్ ను ప్రమోట్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. వెదురు చెట్ల ద్వారా భూ సాంద్రత పెరగడంతోపాటు నీటి శాతం తక్కువ ఉన్న చోట వెదురు చెట్ల పెంపకం వల్ల మంచి ఉపాధి అవకాశాలు కల్పించవచ్చన్నారు. డ్వామా కి సంబంధించి మొరింగ(మునగ పంట) పెంచేందుకు రైతులకు అవకాశాలు కల్పించడంతో పాటు వారు ఉపాధి పొందేలా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. వాటికి అవసరమయ్యే నీటిని జలకళ మరియు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా నీరు ఇవ్వడం వలన వలసలు నివారించడంలో పాటు వారికి ఉపాధి అవకాశాలు కూడా కల్పించవచ్చన్నారు. మత్స్య శాఖ కు సంబంధించి కొత్తగా చేపల కల్చర్ చేసే వాళ్ళకి సబ్సిడీ అందించడం ద్వారా కల్చర్ ని మరింత పెంచవచ్చని అన్నారు. మత్స్యశాఖ కి సంబంధించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా యాక్షన్ ప్లాన్ తయారు చేసి ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మెప్మా కి సంబంధించి మానవ మనుగడలో ఆరోగ్యానికి సంబంధించి చిరుధాన్యాలు ఎంతో కీలక పాత్ర పోషిస్తాయని అటువంటి చిరుధాన్యాలను ఉత్పత్తి చేసి వాటిని సరైన రీతిలో ప్యాకింగ్ చేసి విక్రయించడం వల్ల ఉపాధి అవకాశాలు కల్పించవచ్చు అన్నారు.

# శ్రీమఠంలో ఘనంగా రథసప్తమి వేడుకలు

- పంచరథోత్సవాలపై ఊరేగిన ప్రహ్లాదరాయులు
- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు



**మంత్రాలయం, జనవరి 28, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో రథసప్తమి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి వేకువజాము నుండే ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుప్రభాతసేవ, నిర్మల విసర్జన సేవ, రాయర పాదపూజ, అష్టోదకం, కనకాభిషేకం, పంచామృతాభిషేకం, మహా మంగళ హారతి తదితర పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ మూర్తులకు రజత వాహన సేవ, గజవాహన సేవ, చెక్క, వెండి, స్వర్ణ రథోత్సవం మరియు నవరత్న రథోత్సవం తదితర పంచ రథోత్సవాలపై స్వామివారిని ఉంచి శ్రీమఠం ప్రాకారంలో అశేష భక్తుల మధ్య ఊరేగించారు. ఈ వేడుకలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్లు ఎస్కె శ్రీనివాసరావు, వెంకటేష్ జోషి, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహ మూర్తి, పిఆర్ఓ వ్యాసరాజాచారి, ద్వారపాలక అనంతస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నేరలు దూరంగా ఉంటే బంగారు భవిషత్తుమీదే-జర్జిఅబ్దుల్ రహమాన్



**కోవెలకుంట్ల, జనవరి 28, ప్రభాతవార్త :** జీవిత్మఉలో విద్యార్థి, దశ ఎంతో విలువైనదని అలాగే అనందదాయకమైనది అలాంటి దానిని నేరాల వైపు మల్లించకుండా సాగితస్తే బంగారు భవిషత్తు మీదేనిన జూనియర్ సివిల్ జర్జిషేక్ అబ్దుల్ రహమాన్ సూచించారు. శనివారము స్థానిక ప్రభుత్వం జూనియర్ కాలేజిలో లీగల్‌లిట్రసీ క్యాంపు ప్రిన్సుపాల్ అద్యక్షతన నిర్వహించారు. ఇందులో పాల్గొన్నా జర్జి మాట్లాడుతూ విద్యార్థి లైఫు చాలా ఉన్నతమైన అశయాలతో, ఎంతో విలువలతో కూడినది రాబోవు కాలంలో మీరే న్యాయనిర్ణేతలు కావచ్చును అందులో విద్యార్థి లైఫ్ జీవితములో తిరిగా రాదన్నారు. పరిగేత్తేకాలం, కరిగిపోయే వయస్సులు మనుషులకు తిరిగిరావని చెప్పారు. విద్యార్థి దశలో ఎప్పుడు తప్పటడుగు వేయరాదని చెప్పారు. పొరపాటు గ్రహపాటున అలాంటి అడగు వేస్తే మీరు జీవితాంతము బాదపడాల్సిన స్థితి రావచ్చని చెప్పారు. ముఖ్యంగా నేరాల జోలికి అసవలు వళ్ల వద్దని చెప్పారు. మీరు వంటిపై నారబట్టు వేయడానికి మీతల్లిదండ్రు శరీరముపై గుడ్డలు లేకుండా పస్తులుండి మీమ్ముల్లను కళ్లలో పెట్టుకుని చూసుకుంటున్నారు. అలాంటి తల్లి దండ్రుల అశయాలను తీర్చే వారిగా ముందు సాగాలి కాని తల్లిదండ్రి తెస్తున్నారు మేము సరదాగా తిరుగుతూ జులాయిగా గడపుతు ఉంటే ఏదో ఒక రోజు అసరదాలు చేయడానికి ఇబ్బంది పడుతు నేరాలకు అలవాటు పడతారని చెప్పారు. విద్యార్థి దశలో కష్టపడితే జీవితము అంతా సుఖంగా జీవించ వచ్చుని చెప్పారు. అలాగే సైబర్ నేరగాల్లతో జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. మీరు తల్లి దండ్రు మీ కళ్లల్లోఅనందము చూడటానికి కొనుగోలు చేసిన మోటారు బైకుపై వెళ్ల సెల్‌పోన్ మాట్లాడుతూ వెళ్లతే దురదుష్టము మీ వెంటనే వస్తుంటుందని చెప్పారు. అలాగే కాలేజిలో ర్యాగింట్ చేస్తు బాలికలను వేదిస్తే చట్టాలు మీ చుట్టాలు కాదన్నారు. అలాగే మేజరు కాకుండానే ప్రేమ దామా అంటు కాలం గడిపితే జీవితము అందకారముగా మారుతుందని చెప్పారు. అలాగే లైసన్సు లేకుండా బైకు నడుపడము కూడా నేరమన్నారు. ముఖ్యంగా నేరాలకు దూరముగా ఉండి విద్యాలో మేటిగా నిలిస్తే జీవితములో స్థిరపడితే మీ అంతటి అశ్వర్యవంతుడు మరోకడు ఉండరని చెప్పారు. ఈ కార్యక్రమంలో డియస్‌పి సుదాకరరెడ్డి సిఐ నారాయణరెడ్డి, యస్ఐ మౌళాల, బార్ అసోషియేషన్ అద్యక్షులు అరికట్ల మల్లికార్జునరెడ్డి సీనియర్ న్యాయవాది జియల్ నరసింహులు విద్యాన్థినీ విద్యార్థులు లెక్చరర్లు పాల్గొన్నారు.

## అయ్యా బైరెడ్డి గారు అధికారంలో ఉన్నప్పుడు మీరేం చేశారు



**కర్నూలు విద్య, జనవరి 27, ప్రభాతవార్త:** అయ్యా బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి గత మూడు తరాలుగా అధికారంలో ఉన్నప్పుడు మీరు అభివృద్ధి ఎక్కడ చేశారు. మేం కూడ రాయలసీమ వాసులమే పవన్ కళ్యాణ్ గురించి, దేశభక్తి గురించి మాట్లాడే అర్హత బి వై రామయ్యకు లేదు. నాలుగు సంవత్సరాలుగా కర్నూలు నగరంలో ఏమి అభివృద్ధి చేశారో ప్రెస్‌మీట్ పెట్టి ధైర్యంగా చెప్పగలరా అని జనసేన పార్టీ కర్నూలు జిల్లా నాయకులు పాణ్యం నియోజకవర్గ ఇన్‌చార్జ్ చింతా సురేష్ బాబు అన్నారు. రాజ్‌విహార్‌లో బస్సులను యధావిధిగా తిప్పి విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మంగళగిరి పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి జరగడం లేదని ఈవిషయాన్ని కొంతమంది నాయకులు ప్రాంతాల మధ్య చిచ్చుపెడుతూ ప్రతిప్రాంతం రాష్ట్రం కావాలని డిమాండ్ చేస్తున్నారు. ఇటువంటి విషయాలు ఏట్టి పరిస్థితుల్లో సహించమన్నారు. మూడు రాజధానులంటూ పబ్బం గడుపుతూ ప్రాంతాల మధ్య విద్వేష్యాలు రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. చదువుకున్న యువతకు ఉపాధి అవకాశాలు లేక పక్కరాష్ట్రాలకు వలసపోతున్న సంగతి మీకు తెలుసా అని ప్రశ్నించారు. మంచినీటి సమస్యలు, పారిశుద్య సమస్యలు చాల కాలనీల్లో ఇబ్బందులు పడుతున్నారని, ఇల్లు కట్టుకోవాలంటే మున్సిపల్ అఫీసు చుట్టు ప్రతిరోజు తిరగాల్సి వస్తుందన్నారు. మీ పార్టీ నుంచి అభివృద్ధ చేశాం అని ప్రెస్‌మీట్‌పెట్టి చెపే ధైర్యముందా అని మేయర్‌ను ప్రశ్నించారు.

## ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ



**ఓర్వకల్, జనవరి28, ప్రభాతవార్త ;** మండలంలోని కనమడకల గ్రామంలో వేణుగోపాలస్వామి నూతన ఆలయ నిర్మాణానికి శనివారం పాణ్యం ఎమ్మెల్యే, టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో వేణుగోపాలస్వామి ఆలయ నిర్మాణం చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరు భక్తిభావాన్ని కలిగి ఉండాలని, ఆలయాల నిర్మాణాల్లో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రంగనాథ్‌గౌడ్, ఎంపీపీ తిప్పన్న, సింగిల్‌విండో చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ ఈఓ మద్దిలేటి, సర్పంచ్ పెద్దకాశీం, ఎంపీటీసీ సోమశేఖర్‌రెడ్డి, వైసీపీ నాయకులు తిక్కలి వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రికి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం



**ఆదోని రూరల్, జనవరి 28, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మంత్రికి గ్రామంలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గడప గడప కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డికి గ్రామస్తులు పూలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి గ్రామంలో గడప గడపకు తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా..లేదా..అని లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో నీటి సమస్య, డ్రైనేజీ సమస్య, విద్యుత్ సమస్యలు ఉన్నాయని గ్రామస్తులు, మహిళలు ఎమ్మెల్యే సాయికి విన్నవించారు. మా గ్రామంలో సమస్యలు ఎప్పుడు పరిష్కారం అవుతాయోనని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే సాయి మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం అయ్యేవిధంగా చూస్తానని తెలిపారు. గ్రామాల అభివృద్ధి కోసం వైసిపి ప్రభుత్వం పాటుపడుతుందని ఎమ్మెల్యే సాయి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గీతావాణి, ఆర్ఐ జయరాంరెడ్డి, బిసి కార్పొరేషన్ డైరెక్టర్ మధుసూదన్, ఏడిఎ గిరీష్, ఏఓ పాపిరెడ్డి, ఏడిఎ పురుషోత్తం, ఏపిఓ చంద్రశేఖర్, ఇంజనీరింగ్ ఏఈ మాలిక్, ఏపిఎం జనార్థన్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ నాగమల్లయ్య, సర్పంచ్ బసవరాజు, వైసిపి సీనియర్ నాయకుడు గిడ్డయ్య, పంచాయతీ కార్యదర్శులు సురేష్, నాగరాజు, సచివాలయ సిబ్బంది, నాయకులు తదితరులున్నారు.

## ఈ నెల 30న స్పందన

**కర్నూలు, జనవరి 28, ప్రభాతవార్త :** ఈ నెల 30 వ తేదీ సోమవారం కర్నూలు కలెక్టర్ కార్యాలయంలోని సునయన ఆడిటోరియంలో స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడా యథాతథంగా స్పందన కార్యక్రమం జరుగుతుందని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## పరిశ్రమల ప్రోత్సాహంలో జాప్యం వద్దు - జిల్లా కలెక్టర్




**కర్నూలు, జనవరి 28, ప్రభాతవార్త :** పరిశ్రమల ప్రోత్సాహంలో భాగంగా జాప్యం లేకుండా అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సింగిల్ డెస్క్ పోర్టల్ క్లియరెన్స్ కి సంబంధించి వివిధ శాఖల అనుమతుల కోసం 29 దరఖాస్తులు రాగా 20 దరఖాస్తులను ఆమోదించడం జరిగిందని, మిగిలిన 9 దరఖాస్తులను కూడా త్వరితగతిన ఆమోదించేందుకు సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.. కర్నూలు జిల్లాకు సంబంధించి ఎక్స్పోర్ట్ యాక్షన్ ప్లాన్ లో పత్తి, మిరప, కొర్ర తో పాటు ఆనియన్, టమాటోలను కూడా చేర్చడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అదోని ప్రాంత అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని, అందులో భాగంగా ఆదోని ప్రాంతంలో వలసలు నివారించేందుకు ఎమ్మిగనూరు ప్రాంతంలో ఎంఎస్ఎంఈ పార్క్ డెవలప్మెంట్ కొరకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ రమణారెడ్డి ని ఆదేశించారు. పరిశ్రమల ప్రోత్సాహం మరియు అంతర్గత వాణిజ్య విభాగం వ్యాపారాన్ని సులభతరం చేసే విషయంలో శాఖల పనితీరు చాలా బాగుందని జిల్లా కలెక్టర్ అధికారులను అభినందించారు..ఇదే విధంగా అన్ని అంశాల్లో ప్రగతి సాధించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రైమ్ మినిస్టర్స్ ఎంప్లాయ్మెంట్ జనరేషన్ ప్రోగ్రాం లో భాగంగా 108 యూనిట్లు లక్ష్యం ఉండగా 119 శ్యాంక్షన్ చేశామని మంజూరు అయిన దరఖాస్తు ల్లో 70 గ్రౌండ్ అయ్యాయని, వీటిలో 58 మార్జిన్ మనీని మంజూరు అయినాయని, 34 దరఖాస్తులు బ్యాంకులో పెండింగ్ లో ఉన్నాయని పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సహకారం అందిస్తున్న బ్యాంకర్లను అభినందిస్తూ, మిగిలిన వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

## ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందాలన్నదే ప్రభుత్వ అభిమతం

- పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి



**వెల్దుర్తి, జనవరి28, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందాలన్నదే ప్రభుత్వ అభిమతమని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు. మండలంలోని పుల్లగుమ్మి గ్రామంలో రెండో రోజైన శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఎమ్మెల్యే గ్రామంలోకి రాగానే ఎంతో ఆదరాభిమానాలతో గ్రామ వైకాపా నాయకులు, కార్యకర్తలు, దివంగత చెరుకులపాడు నారాయణరెడ్డి అభిమానులు పూలమాలలు వేస్తూ సాదరంగా ఆహ్వానించారు. గ్రామంలోని ప్రతి గడపకు ఆమె తిరుగుతూ రేషన్‌బియ్యం, సంక్షేమఫలాలతో ప్రభుత్వం అందించే పథకాలు అందుతున్నాయా అని ఆమె ప్రజలకు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే వృద్దులను, వితంతువులు, వికలాంగులను పలకరించగా వారు ఆమెతో మాట్లాడుతూ గతంలో ఫించన్ కోసం తిండీ తిప్పలు లేకుండా ఒకటి రెండు రోజులు పడిగాపులు పడాల్సి వచ్చేదని, అప్పుడు వేలిముద్రలు పడడం లేదంటూ అధికారులు తిప్పి పంపేవారన్నారు. కాని నేడు వైకాపా జగనన్న ప్రభుత్వంలో ఒకటో తేది నిద్రలేచే సరికే ఫించన్‌ను వారి చేతుల్లో పెడుతున్నారని నిజంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, మాకు ఎమ్మెల్యేగా ఉన్న మీరు చల్లగా ఉండాలంటూ వృద్దులు దీవించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జడ్పీటిసి దాదిపోగు సుంకన్న, గ్రామనాయకులు ఎంపిటిసి పుల్లగుమ్మి నాగార్జునరెడ్డి, సర్పంచ్ వెంకటేశ్వరమ్మ, వెంకటేశ్వరరెడ్డి, వెంకటేశ్వర్లు, అచ్యుతరెడ్డి, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాసులు, ఇఓఆర్డీ నరసింహులు, ఏఓ అక్బర్‌బాష, ఆర్ఐ అబ్దుల్‌కలాం, పిఆర్ ఏఇ సురేంద్రరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఇ మునెయ్య, విద్యుత్ ఏఇ రాఘవేంద్రప్రసాద్, విఆర్వో యల్లక్రిష్ణ, వైకెపి సిసి చాముండేశ్వరి, సచివాలయం సిబబ ంది, ఆయా గ్రామాల వైకాపా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం అభివృద్ధి రెండు కళ్లలాంటివి

- కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్



**గూడూరు, జనవరి 28, ప్రభాతవార్త :** సంక్షేమం అభివృద్ధి తనకు రెండు కళ్లలాంటివని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ అన్నారు. శనివారం గూడూరు నగర పంచాయతీలోని 6వ వార్డు కౌన్సిలర్ దస్తగిరి ఆధ్వర్యంలో గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమం, అభివృద్ధిపై ప్రత్యేక చొరవచూపుతున్నారన్నారు. సంక్షేమ పథకాలు ఇంకా అందని వారు ఎవరైన ఉంటే వారంతా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ జులపాల వెంకటేశ్వర్లు, వైఎస్ చైర్మన్లు పి.ఎన్ అస్లాం, లక్ష్మన్న, కౌన్సిలరు నందకిశోర్, టీచర్ కిశోర్, కుమార్, పట్టణ కన్వీనర్ ఆబేలు, మాజీ జడ్పీటీసీ సభ్యుడు ఎల్.వెంకటేశ్వర్లు, వైకాపా నాయకులు మూలగేరి రంగడు, దండు శ్రీను, పాములు శివ, ప్రవీణ్, ప్రతాప్, ప్రభాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మా..!

నన్ను అనాధను చేసి వెళ్లావా..
ఆడదానివని మరిచావా..
కాని పనిచేసి కాదనుకున్నావా..
అక్రమ బంధంతో..
అక్కున చేర్చుకోలేక పోయావా..
తండ్రి వద్దన్నాడని తలవంచుకెళ్లావా..
ఆడది, ఆ ఆ..దది కదాయని అనుకున్నావా..
అమ్మా నీ వదిలేసిన ఈ దేహంను చూసి..
కమ్మని నీడను కంపచెట్లు ఇచ్చాయి..
కాకులు కావ్‌మని రోధించాయి..
మూషికాలు ముద్దాడ్డాయి..
వరాహాలు వాదులాడుకున్నాయి..
జాగిలాలు జాగారణ చేసాయి..
ఎవరూ లేరని..
తుదకు కడుపులో దాచుకున్నాయి..
దారిన వెళ్లేవారు సైతం దయ చూపారు..
దయలేని నీవు మాత్రం..
దరిద్రం పోయిందనుకున్నావు..
అమ్మా అంటే ఆదరింపు..
నీవు చేసిన నేరానికి అనుభవించింది నేను..
నాకే ఎందుకు ఈ పాపం..?

**కొమ్ము రామన్న, ప్రభాతవార్త, కోసిగి..**

# శ్రీశైలం అక్రమ దర్శనాల అడియే నివేదిక బుట్టదాఖలేనా...?





**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి28, ప్రభాతవార్త :** శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో దర్మకర్తల మండలి సభ్యురాలు, తమ దగ్గర పనిచేసే అటెండర్ అక్రమ దర్శనాల చరవాణి సంబాషణ అడియే సోషల్ మీడియా, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియల్లో వైరల్‌గా మారి హల్‌చల్ చేసింది. దర్మకర్తలే దారి తప్పి శ్రీశైలం మల్లన్న ఆదాయంకు గండికోట్టే విధంగా వ్యవహరించిన అడియె తీరు శ్రీశైలం మల్లన్న భక్తులను కలవరపరిచింది. సాక్ష్యత్తు మల్లన్న చెంత ఇట్టి కార్యక్రమాలకు పాల్పడడం చర్చానీయాంశంగా మారింది. క్షేత్రంలో కూడా ఈ సంఘటన బాగనే దుమారం రెపింది. ఎవరి నోట విన్న ముక్కున వేలు వేసుకునే విధంగా క్షేత్రంలో దూమారం రెపింది. సంఘటన వెలుగు చూసిన వెంటనే దేవస్థానం ఆలయ కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న జరిగిన సంఘటనపై దేవస్థానం ఆదికారులను విచారణకు కమిటిని వేయడం జరిగిందని వారు నివేదిక ఇచ్చిన వెంటనే తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని మీడియా సాక్షిగా ప్రకటించారు. కాగా ఇప్పటికి వారం రోజులు గడిచిన నివేదిక యొక్క వివరాలను వెల్లడిపరచకుండా మిన్నకుండిపోవడంతో క్షేత్రంలో చర్చానీయాంశంగా మారింది. విచారణ కమిటి ఏమి నిగ్గు తెల్చింది...? విచారణ అనేది పారదర్శకంగా చేసారా...? లేదా...? విచారణలో ఎవరేవరిని విచారణ చేసారు...? కమిటి నివేదిక కార్యనిర్వహణాదికారికి ఇచ్చిందా...? లేదా...? ఇస్తే నివేదిక బహిర్గతం చేయకపోవడంలో దాగిఉన్నా అంతర్యం ఏమిటి...? నివేదిక బహిర్గతం కాకుండా ఆలయ కార్యనిర్వహణాదికారికి ఏమైన రాజాకీయ నాయకుల, ఉన్నతాదికారుల ఓత్తిడ్లు ఏమైన వచ్చాయా...? ఇక నివేదిక బుట్టదాఖలైనట్లేనా...? ఎవరిని రక్షించే ప్రయత్నంలో విచారణ గుట్టు బయట పెట్టడం లేదు...? చర్యలకు ఉపక్రమిస్తానని ప్రకటించిన ఆలయ కార్యనిర్వహణాదికారి మిన్నకుండిపోవడంలో రహస్యం ఏమైన ఉందా...? అనే ప్రశ్నలు క్షేత్రంలోని స్థానికులల్లో చర్చాగా సాగుతున్నాయి. కమిటి ఇచ్చిన వాస్తవ నివేదికను వెల్లడిపరచకపోవడంతో క్షేత్రంలోని ఉధ్యోగులకు, స్థానికులకు పలు అనుమానాలకు తావిస్తుంది. ఇంకా ఎనాళ్లు విచారణ నివేదిక బయటికి పోక్కకుండా గోప్యం చేస్తారో ...